


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 25, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-



## ప్రచారంలో "చలమల"వెనుకంజ?!

**మునుగోడులో కమల వికాసం కష్టమేనా??**

**కాంగ్రెస్ లో తాను నియమించిన మండల పార్టీ అధ్యక్షులను చలమల ఎందుకు ప్రభావితం చేయలేకపోయారు?**

**బిజెపిలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు ఎన్ని ఓట్లను ప్రభావితం చేయగలరు??**

( వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం )

మునుగోడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో పోలిస్తే వెనుకంజలో ఉన్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. సంస్థాగతంగా బిజెపి బలహీనంగా ఉండడమే కాకుండా, ప్రచారంలోనూ చలమలకు పాత బిజెపి నాయకులు పెద్దగా సహకరించడం లేదని తెలుస్తోంది. సీనియర్ నాయకులను సమన్వయం చేసుకొని, ప్రచార పర్వాన్ని పతాక స్థాయిలోకి తీసుకువెళ్లడంలో చలమల విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా రాజకీయ పరిస్థితులను అంచనా వేస్తే మునుగోడులో బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి విజయం సాధించడం కష్టమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల పలువురు నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పార్టీలో చేరారు. ఒకవేళ నిజంగానే చలమల కృష్ణారెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై వారు బిజెపిలో చేరినట్టయితే, గతంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సమయంలో ఆయన ఏడు మండలాల పార్టీ అధ్యక్షులను, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడితో పాటు కార్యవర్గాన్ని నియమించారు. కానీ ఏ ఒక్కరు కూడా ఆయన వెంట పార్టీని వీడి బిజెపిలో చేరలేదు. మరి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కొంతమంది నాయకులు చలమల కృష్ణారెడ్డి నాయకత్వంలో బిజెపిలో చేరడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కాంగ్రెస్ వీడి బిజెపిలో చేరుతున్న కొంతమంది నాయకులు, ఏ మేరకు ఓట్లను ప్రభావితం చేస్తారన్నది ప్రశ్నార్థకమేనని, అటువంటి వారిని చేర్చుకోవడం వల్ల పెద్దగా పార్టీకి ఒరిగే లాభం లేదని వాదనలు వినిపిస్తున్నాయి.

**బిజెపిలో చేరి చలమల తప్పు చేశారా?**

**గెలిచే ఛాన్స్ లేదని తెలిసి ఎందుకా సాహసం చేశారు??**

**రాజగోపాల్ రెడ్డి ఓటమే లక్ష్యంగా చలమల పని చేస్తున్నారా???**

**అందుకే కాంగ్రెస్ అసంతృప్తులపై ఆయన గాలం వేస్తున్నారా????**

**రేపటి వార్త మిర్రర్ దినపత్రికలో విశ్లేషణాత్మకమైన సమగ్ర కథనం...**

# బీజేపీకి ఓటేస్తే మోరిలో వేసినట్టే



- కాంగ్రెస్ వచ్చేది లేదు.. పోయేది లేదు:
- తెలంగాణ ప్రజల కోసమే పుట్టింది బీఆర్ఎస్
- మంచి ఎమ్మెల్యే గెలిస్తే మంచి ప్రభుత్వం వస్తుంది
- రైతులకు 24 గంటలపాటు నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం

మంచిర్యాల/భూపాలపల్లి

"కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని దీక్ష చేపట్టా. 33 పార్టీలు తెలంగాణకు అండగా నిలిస్తే తెలంగాణ ఇచ్చారు. కానీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసింది ఏమీ లేదు" అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఓటేసే ముందు ఎవరు అభివృద్ధిని చేశారో అనేది పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలను కోరారాయన. శుక్రవారం మధ్యాహ్నం మంచిర్యాల నస్పూర్‌లో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. "తెలంగాణకు కాంగ్రెస్ ఏం చేయలేదు. గోదావరి పక్కనే పారతున్నా కాంగ్రెస్ హయాంలో మంచి నీళ్లు కూడా ఇవ్వలేకపోయారు. కాంగ్రెస్ వల్లే 58 ఏళ్లు తెలంగాణ గోసపడింది. అన్ని రకాలుగా తెలంగాణ ప్రజల్ని

## నేవీ మాజీ అధికారుల మరణశిక్షపై ఊరట

- భారత్ అప్పీల్‌కు ఖతార్ కోర్టు ఓకే
- విచారణ తేదీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- దీనికి సంబంధించి విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది



# కేసీఆర్ నీ టైం అయిపోయింది

- ఆర్మూర్ సభలో అమిత్ షా
- పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ ఏ పనీ చేయలేదు
- తన కొడుకు కేటీఆర్ కోసం వేలాది కోట్ల రూపాయల అవినీతి మాత్రం చేశారు
- "ఇచ్చిన ఏ హామీని కేసీఆర్ సర్కార్ నెరవేర్చలేదు
- పదేళ్లుగా తెలంగాణను నాశనం చేసింది.




నిజామాబాద్

పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ ఏ పనీ చేయలేదని, కానీ తన కొడుకు కేటీఆర్ కోసం వేలాది కోట్ల రూపాయల అవినీతి మాత్రం చేశారని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. ఆర్మూర్‌లో బీజేపీ ఏర్పాటు చేసిన సకల జనుల విజయ సంకల్ప సభ బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగిస్తూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇచ్చిన ఏ హామీని కేసీఆర్ సర్కార్ నెరవేర్చలేదు. పదేళ్లుగా తెలంగాణను నాశనం చేసింది. 2014లో దళితుడ్ని సీఎంను చేస్తానని కేసీఆర్ మాటిచ్చి తప్పారు. కానీ, బీజేపీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తుందని హామీ ఇస్తున్నా. తెలంగాణలో ఆర్టీసీ స్థలాలను కేసీఆర్ ప్రభుత్వం కబ్జా చేసింది. పేపర్ లీకేజ్‌లతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోంది. టేబుల్‌పైన ఎక్కువ డబ్బులు ఎవరు పెడితే.. వాళ్లను మంత్రి వర్గంలో కేసీఆర్

# మునుగోడు కాంగ్రెస్ బలం.. బలహీనత కోమటిరెడ్డే

**"చే"జారుతున్న కాంగ్రెస్ శ్రేణులు... లోపం ఎక్కడుంది?**

**ఉప ఎన్నికల మూడ్ లోనే ప్రజలు... పార్టీల కార్యకర్తలు**

**రాజగోపాల్ రెడ్డిపై ప్రజల్లోను పార్టీ కార్యకర్తల్లోనూ భారీ అంచనాలు**

**ఆ అంచనాలను రాజన్న అందుకునేనా? గెలుపు మంత్రాన్ని పఠించే నా??**



( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బలం, బలహీనత ఆ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డే నని పేర్కొనడం అతిశయోక్తి కాదేమో?!. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ బావుట ఎగరవేయాలంటే కోమటిరెడ్డి తన ఆర్థిక బలాన్ని ప్రదర్శించాల్సిందే నని ఆ పార్టీ వర్గాల అంటున్నాయి . ఇప్పటివరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఆర్థిక సహాయం అందలేదంటున్నారు . ఇదే పరిస్థితి ఎన్నికల నాటి వరకు కొనసాగితే, రాజగోపాల్ రెడ్డి విజయ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఆర్థిక హంగు, ఆయన వ్యక్తిత్వం... కాంగ్రెస్ పార్టీకి అదనపు బలమైతే, ఆయన ముక్కుసూటి తనం, ద్వితీయ శ్రేణి నాయకులను గుర్తించి పేరు పెట్టి పిలువ లేకపోవడం, నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలతో పెద్దగా సత్సంబంధాలు లేక పోవడమన్నది ఆయన బలహీనతగా పేర్కొంటున్నారు.

ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న వారిని కూడా రాజగోపాల్ రెడ్డి గుర్తించి, పేరు పెట్టి పిలువ లేకపోవడం అన్నది ఆయనకు పెద్ద మైనస్ అని చెబుతున్నాను. ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్న కార్యకర్తలు, కొంతమంది సీనియర్ నాయకులు బీఆర్ఎస్, బిజెపిల గూటికి చేరారు. వారిని మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కట్టడి చేయలేక పోవడానికి కారణాలు ఏమిటన్నది ఆత్మ విమర్శ చేసుకోవాలి .. ఏడాదిన్నర క్రితం మునుగోడు అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఉప ఎన్నికల్లో అటు అధికార పార్టీ, ఇటు బిజెపి తరపున పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేశారు. పార్టీలలో జాయినింగ్ ల పేరిట ద్వితీయ శ్రేణి నాయకులకు భారీగా డబ్బులు ముట్ట చెప్పారన్న వాదనలు లేకపోలేదు. ఇప్పుడు సాధారణ ఎన్నికలనూ ప్రజలు, వివిధ పక్షాల కార్యకర్తలు, నాయకులు అభ్యర్థుల నుంచి అదే మొత్తంలో ఆర్థిక సహకారాన్ని కోరుతున్నారు. కానీ ఇప్పటివరకు మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు కార్యకర్తలు, నాయకుల ఆర్థిక అంచనాలను అందుకోవడం పూర్తిగా విఫలమయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనపై కార్యకర్తలు, నాయకులు పెట్టుకున్న ఆర్థిక అంచనాలను అందుకుంటారా?, లేకపోతే చేతులు ఎత్తేస్తారా?? అన్నది మరో వారం రోజుల వ్యవధిలో తేలి పోనుంది.



## మోడీ గ్యారెంటీ.ఏ డి వారంటీ

## తెలంగాణలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 24.176 బూత్ కమిటీ ఆధ్వర్యంలోప్రతి ఇంటింటికి తిరుగుతూ బిజెపి మేనిఫెస్టోకరపత్రాలనుఅందించడం జరిగింది.ఎంపీ ధర్మపురి అరవింద్ ను మన పార్లమెంటు పరిధిలోనిఏడు నియోజకవర్గాలలోఅత్యధికంగా ఉన్న రైతులు, బీడీ కార్మికులు,గల్ఫ్ కార్మికుల మేలు కోసం బిజెపిమేనిఫెస్టోలో పొందుపరిచి కృషి చేస్తున్నారు.ఇప్పటికే పసుపు బోర్డు సాధించడంతోరైతులకు మేలు చేకూరడంతోపాటు ,పార్లమెంట్ పరిధిలోని మూడు షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడంతోరైతులకు అధిక లాభదాయకం కలుగుతుంది,బీడీ కార్మికుల కోసం ప్రత్యేకంగా 500 పడకల ఆసుపత్రి నిర్మించడంతోవారు ఆరోగ్యంగా దృఢమవ్వడంతో పాటు ఆర్థికంగా బలపడతారు,గల్ఫ్ కార్మికుల శ్రేయస్సు కోసంమంత్రిత్వ శాఖ ఏర్పడడంతోవాళ్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండాప్రయోజనం కలుగుతుంది.ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు గిన్నెల అశోక్,బిజెపి నాయకులు జక్కుల ప్రవీణ్ కుమార్, కటకం వినయ్, సొరపాక సంపత్దికొండ శ్రీనివాస్, బజాజ్ మహేష్మచ్చ మహివాస్,నల్ల ప్రశాంత్ ముల్క విష్ణు, మణికంఠ,రాజు తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్అర్ గెలుపు రేవంత్ గెలుపు

## కాంగ్రెస్ ను మోసం చేసిన సబితను తుక్కుతుక్కుగా ఓడిస్తాం

## కె ఎల్ ఆర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్

వార్త మిర్రర్ నవంబర్ 23 : ఆర్ కె పురం లో రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతు.. కేఎల్ఆర్ అన్న అంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలియనివాడు లేడు... నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు కేఎల్ఆర్ అన్న అని, అన్న గెలుపు రేవంత్ గెలుపు అని చెప్పారు... కాంగ్రెస్ సైనికులు కష్టపడి సబితమ్మని గెలిపిస్తే పార్టీ కి, కార్యకర్తలకి ద్రోహం చేసి బీ ఆర్ ఎస్ కి అమ్ముడుపోయిందని.. ఆ అమ్ముడుపోయిన సబితమ్మ ని తుక్కు తుక్కుగా ఓడించాలని పిలుపునిచ్చారు.. కార్యకర్తలు అందరు కష్టపడి పని చేసి మహేశ్వరంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయండి అని పిలుపునిచ్చారు. తప్పకుండా మల్లి ఇంకోసారి మహేశ్వరం నియోజకవర్గం లో ప్రచారనికి వస్తను అని తెలియజేశారు..

## కుట్రలతో కుసుకుంట్ల విజయాన్ని ఆపలేరు

### మునుగోడు గడ్డ కూసుకుంట్ల అడ్డా

### బిఆర్ఎస్ వై గ్రామ శాఖ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీకుట్రలతో కూసుకుంట్ల విజయాన్ని ఎవరు ఆపలేరని బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.. మునుగోడు నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభ్యర్థి అయినటువంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయకండి గెలుపు బిఆర్ఎస్ పార్టీదే అని మునుగోడు గడ్డ ప్రభాకర్ రెడ్డి అడ్డ అని సవాల్ చేస్తూ ఇతర పార్టీ నాయకులకు అర్థమైందన్నారు... డబ్బు ప్రలోభాలకు మభ్యపెడుతూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న రియల్టర్, కాంట్రాక్టర్ల అభ్యర్థుల ను తరిమి కొట్టి మునుగోడు నియోజకవర్గంలో కుసుకుంట్ల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మునుగోడు అభివృద్ధికి సహకరించాలని కోరారు..




## రైతులకు ఉచిత 24గంటల కరెంట్

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### మహేశ్వరం లో ఎన్నికల ప్రచారం

### నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఎల్ ఆర్

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 24: మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం మండలం లోని పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ మీకు వచ్చే నెల నుండి ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియచేశారు మరియు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులు లేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు,ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని,ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మైనారిటీ సోదరులను మోసం చేశారని గిరిజనులను కూడా మోసం చేశాడని బీసీ బంధు అని చెప్పి బీసీ లను కూడా మోసం చేశాడని ఇంకా ఎన్నాళ్ళు ఇలా పేద ప్రజలను మోసం చేస్తావని ప్రశ్నిచారు.అదే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిరూ పేద కుటుంబాల కోసం రేషన్ షాపు వెలితే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులు వచ్చేవి ఇప్పుడు అవ్వి అయిన ఇస్తున్నవ కెసిఆర్ మా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని ప్రేష్ణించారు. అలాంటిది మల్ల మా పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రజలను ఎలా ఓటు అడగాలనిపిస్తుంది అని అన్నారు.నేను ముప్పై ఐదు సంవత్సరాలనుండి వ్యాపారాలు చేస్తున్నానని నేను వేల మందికి ఉద్యోగాలు కలిపించానని ఇక్కడ నేను సేవ చేయడానికి వచ్చాను కానీ దోచుకోవడాని కాదని,మా కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని అవ్వి కూడా సన్న బియ్యం ఇస్తామని రైతు బంధు 15,000 ఇస్తామని,కౌలు రైతులకు కూడా 12,000 రైతు బంధు ఇస్తామని,అలాగే కరెంటు 200 వందల యూనిట్లు ఉచితం గా ఇస్తామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణించే వసతి కలిపిస్తామని,గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తామని ఇలాంటి పథకాలు మీకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చింది అని ఇవి అన్ని గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయయవలిందిగా కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘుమారెడ్డి,కాకి ఈశ్వర్ ,అవుల యాదయ్య ,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## భువనగిరి లో కుంభం ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ లో శుక్రవారం రోజున భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు,వార్డు ప్రజలు అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు,కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వార్డు ప్రజలకు వివరించి చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం శంకుస్థాపనాలకే పరిమితమైందన్నారు, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల రాజ్యం వస్తుందని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,తంగేళ్లపల్లి రవికుమార్,వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రతుకులు మారాలంటే కారు గుర్తే రావాలి

## కల్వకుర్తి నియోజకవర్గంలో జైపాల్ యాదవ్ గెలుపు తథ్యం



రేపని శివ ఆరో వార్డు గుర్రం గుట్టబ్రతుకులు మారాలంటే కారు గుర్తే రావాలి అని రేపని శివ అన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దేశానికి గాని రాష్ట్రానికి గాని చేసింది ఏమీ లేదన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దన్నుకోవాలని చూస్తుందన్నారు. బిజెపి కులాల మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దన్నుకోవాలని చూస్తుందన్నారు. కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపు తథ్యమని రేపని శివ పేర్కొన్నారు.

## పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24 పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బట్టు రాందాస్( కిషన్) మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వృద్ధాప్య పింఛన్లు వికలాంగుల పింఛన్లు రైతు బంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కెసిఆర్ కిట్టు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు గ్రామాలలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు రైతు వేదికలు స్మశాన వాటికలు ప్రకృతి వనం డంపింగ్ యార్డు కొత్త కలెక్టరేట్ భవనాలు కొత్త గ్రామపంచాయతీ భవనాలు గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు మిషన్ భగీరథ మిషన్ కాకతీయ జిల్లాకు మెడికల్ కాలేజ్ జిల్లాకు ఐటీ హబ్ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తున్నారు మరియు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సొంత నిధులతో కళ్యాణ లక్ష్మి పట్టు వస్త్రాలు పేదవారికి ఆర్థిక సహాయం వాటర్ ప్లాంట్ లు గ్రామాలలో బోర్లు వివిధ గ్రామాలకు కొత్త గుళ్ళ నిర్మాణానికి ఆర్థిక సహాయం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే నిజాయితీ నిడంబరత కలిగిన భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి

## మెట్ల దారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన

### కందాడి మణిపాల్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి తెలంగాణ బతుకమ్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కందడి మణిపాల్ రెడ్డి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మెట్ల దారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలేరు గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విచ్చలవిడిగా మద్యం పంచుతూ యువతను మద్యానికి బానిసలుగా చేస్తున్నారని మహిళా ఓట్లు దండుకునేందుకు మహిళలకు ఉచిత హామీల పేరుతో కూచుటోపి పెడుతున్నారని ఆరోపించారు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లలో అభ్యర్థులను గెలిపిస్తే కోట్లు దండుకోవడమే తప్ప ప్రజలకు సేవ చేయరని తెలిపారు మీకు సేవ చేసే మణిపాల్ రెడ్డి ని గెలిపించండి మైకు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు




## సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచారం

## గత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదు

### బొజ్జ చిన్నవెంకులు

చిట్యాల వార్తా మిర్రర్:నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం రోజు ప్రచారంలో భాగంగా సిపిఎం బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీటీసీ,ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూప-నరసింహ పాల్గొని ప్రభుత్వం పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని వివరించారు. వెలిమినేడు నుండి సిరిపురం వెళ్లే రోడ్డు అదేవిధంగా వెలిమినేడు నుండి ఎల్లంకి వెళ్లే రోడ్డు కూడా ఇప్పటివరకు నిర్మించలేదని, ఎన్నో కార్యక్రమాలు శిలాఫలకాలికే పరిమితమయ్యాయని ఈ ప్రచారంలో భాగంగా ఆమె వివరించారు. కావున ఈసారి సిపిఎం అభ్యర్థిగా నిలబడ్డ బొజ్జ చిన్నవెంకులుని ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి,బొంతల చంద్రారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు,జిట్టా నాగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్టా సరోజ, మల్ల మహేష్, గ్రామ కార్యదర్శి పంది నరేష్, సభ్యులు నాతి కిరణ్ కుమార్, గోలి సాయికిరణ్, కురాకుల బాలు, ఆరూరి శంబెయ్య తదితరులు పాల్గొన్నారు.




## మూఢనమ్మకాలను విభేదించడం లో డార్విన్ సిద్ధాంతమే కీలకం

### బికస్తూరి ప్రభాకర్

మిర్యాలగూడ , నవంబర్:- 24 ( వార్త మిర్రర్) మూఢనమ్మ కాలను నిర్మూలించడంలో డార్విన్ జీవ పరిణామం సిద్ధాంతం కీలకంగా పనిచేస్తుందని తెలంగాణ ఉద్యమ కారులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు ఆదర్శ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డార్విన్ జీవ పరిణామ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కు శాస్త్రీయ పరిజ్ఞానం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జీవం పుట్టుక ఏవిధంగా ఆవిర్భవించిందో జీవ పరిణామ సిద్ధాంతం తెలియజేస్తుందని కొంత మంది కొన్ని అభూత కల్పనలను సృష్టించి మూఢ విశ్వాసాలను పెంపొందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ఇన్చార్జి సృజన, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో అకాల మృతి చెందిన గంగాదారి స్వప్న కుటుంబానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి 20,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగ నరసింహ మాజీ ఎంపీటీసీ బోడిగి మారెమ్మ బొడిగ సాయిలు వెంకటేశం బొడ్డుపల్లి వెంకటేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుట్రలతో కుసుకుంట్ల విజయాన్ని ఆపలేరు

### మునుగోడు గడ్డ కూసుకుంట్ల అడ్డా

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కేతరాజు బాలకృష్ణ



చౌటుప్పల్,వార్త మిర్రర్బీకుట్రలతో కూసుకుంట్ల విజయాన్ని ఎవరు ఆపలేరని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కేతరాజు బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.. మునుగోడు నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభ్యర్థి అయినటువంటి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయకండి గెలుపు బిఆర్ఎస్ పార్టీదే అని మునుగోడు గడ్డ ప్రభాకర్ రెడ్డి అడ్డ అని సవాల్ చేస్తూ ఇతర పార్టీ నాయకులకు అర్థమైందన్నారు... డబ్బు ప్రలోభాలకు మభ్యపెడుతూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్న రియల్టర్, కాంట్రాక్టర్ల అభ్యర్థుల ను తరిమి కొట్టి మునుగోడు నియోజకవర్గంలో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మునుగోడు అభివృద్ధికి సహకరించాలని కోరారు...

## బిర్ల ఆయిలయ్య వెంటే ఆలేరు ప్రజలు

## ఉన్నారు .! ఆయన చేసిన సేవలకు ప్రజలు పట్టం కడతారు

### అనిత బిర్ల ఆయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేసిన సేవలకు ప్రజలు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తారని తెలిపారు అనిత బీర్ల ఐలయ్య కాంగ్రెస్ కు మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ గెలిస్తే ఉచిత బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ మహిళా సంక్షేమానికి ఎన్నో హామీలతో కాంగ్రెస్ ఎన్నికల ముందుకు వచ్చిందని అన్నారు ఆరు గ్యారంటీలతో ప్రజల వద్దకు వెళితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు



## వెల్వర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కలుకూరి మహేష్ తో 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు వారికి ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి వెలువర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లూరి రాములు మొగిలి పాక గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్షపతి మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్ చెవ్వ వెంకటేశం మల్లం రాములు కలుకూరి లక్ష్మయ్య కలుకూరి నరేష్ చేగూరి మచ్చ గిరి కలుకూరి వెంకటేష్ బుడిగె బాల మల్లేశం కల్లూరి శివ కల్లూరి ఉదయ్ కల్లూరి లింగస్వామి కాలువల నవీన్ ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,చేవ్వ వెంకటేష్,మల్లం రాములు,కలుకూరి లక్ష్మయ్య,కల్లూరి నరేష్,చేగూరి మచ్చ గిరి,కల్లూరి వెంకటేష్, బుడిగే బాలమల్లేశం, కలుకూరి మచ్చగిరి, కల్లూరి శివ,కల్లూరి ఉదయ్,కలుకూరి లింగస్వామి,కలవల నవీను పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ చెస్ జట్ల ఎంపికు

మిర్యాలగూడ ,నవంబర్ :- 24 ( వార్త మిర్రర్) నలగొండ జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాల,బాలికల చెస్ క్రీడా ఎంపికలు నల్గొండ పట్టణంలో ని ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడ్డాయి.జిల్లాస్కూల్ గేమ్స్ కార్యదర్శి, జి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమ%శీ% లో జిల్లా విద్యా శాఖ అధికారి బి, భిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులని ఉద్దేశించి మాట్లాడుతూ చెస్ క్రీడా ద్వారా మానసిక పునరుత్తేజానికి,పరిపక్వత కు దోహపడుతుంది అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు చెస్ ఎంపిక పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యానాల ప్రభాకర్ రెడ్డి గాంధీ గ్లోబల్ సంస్థల రాష్ట్ర కార్యదర్శి, చెస్ జిల్లా కార్యదర్శి కరుణాకర్ రెడ్డి , వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కె, నర్సిరెడ్డి ,రవీందర్ , నాగరాజు , కే శ్రీనివాసరావు, టీ శంభులింగం, ఎన్ కవిత,యాదయ్య, గఫార్, శ్రీకాంత్ రెడ్డి, ఏం సావిత్రి, టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## డబ్బును ఓడించండి నిజాయితీని గెలిపించండి
### నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని

నకిరేకల్ వార్తా మిర్రర్ :నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట పట్టణం కేంద్రం, నీర్నెముల, శోభనాద్రిపురం, లక్ష్మాపురం ల,కొత్తగూడెం నిదానపెల్లి గ్రామాలల్లో బి ఎస్ పి అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో షాప్ టు షాప్, గ్రామాల్లో గడప గడప తిరుగుతూ డబ్బును ఓడించండి నిజాయితీని గెలిపించండి అంటు నోటు ఇవ్వండి ఓటు వెయ్యండి అంటూ తిరిగారు.మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బద్ధంగా ప్రతి ఒక్కరూ ప్రోలోభావాలకు గురికాకుండా ఓటు వేయాలని తన ఎన్నికల ఖర్చులను కూడా ప్రజల నుండే సేకరిస్తున్నట్టు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ ఉపాధక్షులు పావిరాల నర్సింహా యాదవ్,మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల ఉపాధక్షులు గుని రాజు, మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల కార్యదర్శి బందెల అనిత, మండల కోశాధికారి గట్టు రమేష్, నాయకులు నన్నెపక రామ్ కుమార్,మల్లేష్, వినయ్, మల్లికార్జున్, ఉదయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు



## పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం.! నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
### చింతల కృష్ణయ్య
### భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు చింతల కృష్ణయ్య భువనగిరి నియోజకవర్గంలో ప్రచారంలో ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారని భువనగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలను అందజేశామని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య స్వార్థానికి పార్టీలు మారే వ్యక్తులకు ఎన్నికల్లో ప్రజలు సరైన సమాధానం చెప్తారని తెలిపారు పైల శేఖర్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించుకుంటామని భీమా వ్యక్తం చేశారు చింతల కృష్ణయ్య



## నేను మీ బిడ్డలాంటి వాణ్ణి ఒక్కసారి అవకాశం ఇవ్వండి:ఆది శ్రీనివాస్

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 24జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలంలో ని గంభీర్పూర్, తాండ్రియాల, సిరికొండ, కథలాపూర్, ఇప్పపెల్లి, పోతారం గ్రామాల్లో శుక్రవారం రోజున వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో భాగంగా గడప గడప కు ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం కరెంటు విషయంలో దుష్ప్రచారం చేస్తుందన్నారు.అలాగే కెసిఆర్ లో ఓడిపోతున్నామన్న భయం మొదలయ్యిందన్నారు.ఇప్పటి వరకు మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు మొదలు కానీ గ్రామాలు చాలా ఉన్నాయన్నారు.సూరమ్మ చెరువు కోసం అనేక పోరాటాలు చేశానని ప్రజలకు గుర్తు చేశారు.మేము అధికారంలోకి వస్తే పేదింటి ఆడ బిడ్డలకు కళ్యాణం సమయంలో తులం బంగారం ఇస్తామన్నారు.నేను ఇప్పటికి నాలుగు సార్లు ఓడిపోయానని, అయినా ప్రజల్లో ఉన్నానని కాబట్టి నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను వేములవాడ ఎమ్మెల్యే గా హస్తం గుర్తుపైన ఓటు వేసి దీవించాలని మహిళలను వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ నాగరాజు,ఎంపీటీసీ పులి శిరీష-హరిప్రసాద్, లింగా గౌడ్, తోట్ల అంజయ్య,వేల్చాల సత్యనారాయణ, అల్లూరి దేవయ్య,బైరా దేవా,ఆకుల సంతోష్,పబ్బ శ్రీనివాస్,గోపిడీ ధనంజయ్ రెడ్డి,కల్లెడ గంగాధర్,ఊరుమాళ్ళ చారి, నక్క నర్సయ్య, పంజాల మారుతి గౌడ్,మండలోజ్ చారి,మామిడిపెల్లి(హెూండా) వెంకటి గౌడ్,పోతుగంటి భూమ గౌడ్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్కు బిజెపికి ఓటు వేస్తే అంధకారమే
### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్లు వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 24ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జయపాల్ యాదవ్ గెలుపుకై 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సోనా జయరాం నాయక్ ఆమనగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో 9వ వార్డ్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రి నాయక్ గుత్తి శేఖర్ బి బాలస్వామి చంద్రమౌళి గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి
### బి.వెంకట్ సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తూ ఒకరినొకరు విమర్శించుకునే బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకే రకమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలను దోచుకొని ఎన్నికల్లో వందల కోట్లు కుమ్మరిస్తున్నాయని వీరందరినీ ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని సిపిఎం జాతీయ కమిటీ సభ్యులు బి వెంకట్ ప్రజలను విజ్ఞప్తి చేశారు శుక్రవారం రోజున వలిగొండ పట్టణంలో నిర్వహించిన సిపిఎం ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏలుతున్న బిజెపి ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా విస్మరించిందని మరొకవైపు స్వాతంత్ర అనంతరం సంపాదించుకున్న ప్రభుత్వ సంస్థలను ఆస్తులను కారు చౌకగా కార్పొరేట్ అధిపతి అయిన ఆదాని అంబానీ లకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించి దేశంలో నిరుద్యోగం లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని 10 సంవత్సరాలు గడిచిన వాటిని నెరవేర్చలేకపోయిందన్నారు దళితులకు దళిత బంధు పేరుతో బీసీలకు బీసీ లోన్ల పేరుతో ఇల్లు లేని పేదలకు గృహలక్ష్మి పేరుతో మోసం చేయడం తప్ప ఆ పథకాలు పేద ప్రజలకు అందిన పరిస్థితి లేదన్నారు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని హక్కును కోల్పోయారని అన్నారు దేశం అధోగతి పాలు కావడానికి 50 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ పుణ్యమేనని వారి పరిపాలన సక్రమంగా లేకపోవడంతో దుర్మార్గమైన బిజెపి పాలన రావాల్సి వచ్చిందని అందుకే బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఓట్లు వేస్తే ప్రజలకు బాధలు మరింత పెరుగుతాయని వారు మాత్రం కోట్ల రూపాయలు సంపాదించుకొని ప్రజలకు అందుబాటులో ఉండరని సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని తన యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజలు మూసి జల కాలుష్యంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తాను ఎమ్మెల్యేగా గెలిస్తే మూసి జల కాలుష్యాన్ని నివారించేందుకు గోదావరి జలాల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడుతామని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు విద్యా వైద్య సౌకర్యాల కోసం నిరంతరం పని చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య బొల్లు యాదగిరి రాచకొండ రాములమ్మ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ మెరుగు వెంకటేశం కల్లూరి రామచందర్ సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ సిపిఎం మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ సిపిఎం నాయకులు వెల్మకన్నె బాలరాజు పలసం స్వామి రాధారపు మల్లేశం తుమ్మల నర్సిరెడ్డి దొడ్డి బిక్షపతి సల్ల ఐలయ్య కొమ్ము స్వామి వేముల లక్ష్మయ్య ధ్యానబోయిన యాదగిరి పిట్టల అంజయ్య,మంగ బాలయ్య,పోలేపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపిన వైఎస్ ఆర్ టి పి అధినేత షర్మిల ఆదేశాల మేరకే నిర్ణయం
### నియోజకవర్గ ఇంచార్జి పోకల అశోక్
### సాధారణంగా ఆహ్వానించిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల వార్తా మిర్రర్బీనకిరేకల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్టిపి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ నియోజవర్గ ఇంఛార్జి పోకల అశోక్ తెలిపారు. ఆ పార్టీ అధినేత వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ , చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య వైఎస్సార్ తెలంగాణ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి పోకాల అశోక్ ను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ లోని 6 మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి తెలియజేస్తూ వేముల వీరేశం ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తీర్మానించారు. ఆ పార్టీ కి చెందిన రామన్నపేట మండల పార్టీ అధ్యక్షులు మెడబోయిన వెంకటేష్ యాదవ్, నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు నరసింహ, చిట్యాల మున్సిపల్ అధ్యక్షులు దామోదర్, నల్గొండ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బత్తుల మల్లేష్ గౌడ్, కట్టంగూరు మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ గారు కేతపల్లి మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి నలగొండ జిల్లా క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి అబ్రహంగారు ,నల్గొండ వైఎస్ఆర్ టి పి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవసరి పాపయ్య, అమనబోలు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లాజీ అంజయ్య, నార్కెట్ పలి గ్రామ శాఖ అధ్యక్షులు జక్కల శ్రీరాములు, వైఎస్ఆర్ టి పి నల్గొండ జిల్లా యువజన అధ్యక్షులు వడ్డెర సైదులు ,అభ్యర్థి వేముల వీరేశం కోసం నియోజకవర్గం లోని అన్ని గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి మమేకమై అభ్యర్థి గెలుపు కోసం శయ శక్తుల కృషి చేస్తామని నిర్ణహించి, తీర్మానించి, ఆ పార్టీ ఇంచార్జీ పోకల అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చేపూరి యాదయ్య , కౌన్సిలర్ కోనేటి కృష్ణ , జిట్టా చంద్రకాంత్, గంట. శ్రీనివాస్ రెడ్డి, పోసపోయిన నరసింహ, బోడో శ్రీనివాస్ , పోకల యేసు రత్నం, ,మైనార్టీ నాయకుడు మొబిన్, పిల్లి నాగేష్ , సిక్కు సోదరులు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ క్యాంప్ లో ఘనంగా బీఆర్ఎస్ నాయకులు సోమిరెడ్డి బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 24 ..బిఆర్ఎస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ కంచర్ల సోమి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు సంజయ్ జైన్, వీరేందర్, శ్యామ్, లక్ష్మీనారాయణ, కైలాష్ పతి గౌడ్, మనోహర్, నాని, కృష్ణ, చంద్రశేఖర్, సందీప్, రవి, గంగ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలో చేరికలతో కాంగ్రెస్ పార్టీలో జోరు

శంకర్‌పల్లి: నవంబర్ 24: ( వార్త మిర్రర్ న్యూస్ ): శంకర్‌పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు రోజు రోజుకు పెరుగుతూ మంచి హుషారు మీద ఉన్నది. పార్టీలో పెద్ద ఎత్తున చేరికలతో రోజు రోజుకు బలంగా తయారవుతుంది. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ లీడర్ మోహిన్ తో పాటు 20 మంది యువకులు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పామెన జ్యోతి భీమ్ భరత్‌సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరగా.. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మోహిన్ మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని భీమ్ భరత్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు వై ప్రకాష్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, శశికాంత్, ప్రవీణ్, కుమార్, తౌఫిక్, రామ్ చందర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, ప్రసాద్, శ్రీధర్ గౌడ్, శ్రీధర్ పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి.... అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24... సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు అభ్యర్థి మేకల సారంగపాణి. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తార్నాక డివిజన్ లో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తార్నాక డివిజన్ లాలపేట్, వినోబానగర్, శ్రీ పురి కాలనీ,చంద్రబాబు నాయుడు నగర్ ప్రాంతాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. సికింద్రాబాద్ లో ఈసారి బిజెపి అభ్యర్థి మేకల సారంగా పాణి ని గెలిపించుకుని తీరుతామని ప్రజలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,ఈసారి సికింద్రాబాద్ లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు.సికింద్రాబాద్ లో సమస్యలు పేరుకుపోయాయని,సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రజా సమస్యలను పరిష్కరించడం లో విఫలం అయ్యాడని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బీజేపి నాయకులు రాము వర్మ, సుక్క గణేష్ ముదిరాజ్, వీరన్న, ప్రకాష్ గౌడ్,అనూష తార్నాక డివిజన్ అధ్యక్షురాలు సత్యవతి దితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి లో పతి గెలుపు కోసం సతి సాహస ప్రచారం

శంకర్‌పల్లి: నవంబర్ 24: ( వార్త మిర్రర్ న్యూస్): ఏడు అడుగుల బంధమే కాదు కష్టమైనా సుఖమైన మీలో సగమే అనేది భార్యభర్తల బంధం. ఇప్పుడు ఇదే స్ఫూర్తి ఈనాటి రాజకీయాల్లో కూడా కొనసాగుతోంది. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ గెలుపు కోసం ఆయన సతి జ్యోతి సాహస ప్రచారం చేస్తోంది. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధి మహాలింగాపురం గ్రామంలో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ సందర్భంగా జ్యోతి గ్రామాలలో పర్యటిస్తూ బిజీబిజీగా దూసుకుపోతున్న విషయం విధితమే. అయితే నేను కూడా మీ వెంటే అంటూ తన భర్త పామేన భీం భరత్ ను గెలిపించాలని జోరుగా ప్రచారం చేస్తోంది. ఆమె ప్రతి ఇల్లు తిరుగుతూ చేతి గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. చేవెళ్లలో ఈసారి చేతి గుర్తును గెలిపించు కుందామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఓట్లను అడిగారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ హుస్సేన్, నిజాం సమీ, సమ్మిద్దిన్, అజ్మత్, యూసుఫ్, కాజా ఉన్నారు.



## విజయపురి కాలనీ మసీదు వద్ద టిఆర్ఎస్ నాయకుల ప్రచారం
## నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసిన పద్మారావు
## గౌడ్ కు మద్దతు తెలిపాలని మైనార్టీలను కోరిన రాజేష్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24... సికింద్రాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం నగర నాయకులు పెద్దన్న రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ చేసిన అభివృద్ధికి తోడ్పడాలని పద్మారావు గౌడ్ కుమారులు తీగుళ్ళ కిశోర్ కుమార్ గౌడ్, జామా మాజిద్ ఈ మహమ్మదీయ , విజయపురి కాలనీ మాజిద్ పెద్దలు మరియు కమిటీ సభ్యులతో కేసీఆర్ సారద్యంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమములో మహమ్మద్ అబ్రార్ అల్ హాక్, మహమ్మద్ ఇమ్తియాజ్, అడ్డు భాయ్ , మహమ్మద్ ఆలీ, బీఆర్ఎస్ పార్టీ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేశ్ గౌడ్ పెద్దన్న, హాజీ, అఫ్రోజ్ ఖాన్ , జావీద్, జునేద్, రాజా, షారుఖ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25,26,27 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకోగలరు
## రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్23స్థానిక ఎన్నికలలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరిగే ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి సూచన మేరకు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న పోలీస్, పర్సనల్ వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మొదలైనవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వినియోగించుకోవడానికి, పి.ఓ.లు, ఎ.పి.ఓలకు శిక్షణ ఇవ్వడానికి షెడ్యూల్ చేయబడినట్లు రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలియజేయడం జరిగింది. 25 వతేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 9.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శేరిగూడ లోని శ్రీ ఇందు కాలేజ్, ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ,ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలోపోలీస్,పర్సనల్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా 25,26,27 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్లందరూ ఓటు వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి పేర్కొన్నారు.



## తొర్తి గ్రామంలో గడప గడప కు
## ప్రచారంలో పాల్గొన్న చల్మెడ కూతురు నివేదిత

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 24జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం తొర్తి గ్రామంలో శుక్రవారం రోజున చల్మెడ లక్ష్మినర్సింహా రావు కూతురు నివేదిత గడప గడప కు ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి చల్మెడ నివేదితకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం మహిళలను కలిసి ప్రభుత్వం చేస్తున్న పథకాలను వారికీ వివరించారు.అలాగే కెసిఆర్ భీమా-ప్రతి ఇంటికి ధీమా పథకం వల్ల ప్రతి కుటుంబానికి ఏవిదంగా లబ్ది చేకూరుతుందో మహిళలకు అవగాహనా కల్పించారు.అలాగే ముమ్ముందు ఈ సంక్షేమ పథకాలను కొనసాగించాలంటే బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొలకాని శేఖర్,ఉపసర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మట్కామ్ భూమయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమరులను అవమానపరిచిన కేసీఆర్



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24 అమరుల త్యాగాలను మరిచి వారిని అవమానపరిచిన చరిత్ర కేసిఆర్ దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈతాప రాములు అన్నారు,శు క్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టే సమయాన పార్లమెంట్ లో లేని కేసీఆర్ తన వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు, సుమారు 1200 మంది అమరవీరుల త్యాగఫలం వాళ్లనే సోనియా గాంధీ చలించి ఎన్నో కష్టనష్టాలకోర్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు,ఎన్నికల సభల్లో కేసీఆర్ తానొక్కడి కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ ఉద్యమ కాలంలో ఒక్క రక్తపు చుక్క చిందిచకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గొప్పలు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు, తెలంగాణ రాష్ట్ర సకారం కోసం అనేకమంది అమరులు వారి ప్రాణ త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు,తెలంగాణ రాష్ట్ర సాధన సెంటిమెంటుతో అధికారం చేపట్టి కులాలకు,మతాలకు తాయిలాలంటూ వాటి మధ్య దూరం పెంచిన నయా తుగ్లక్ అని విమర్శించారు,వెంటనే తెలంగాణ అమరులను అవమానపరిచిన కేసీఆర్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



## ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం
## లాలాపేటలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24.. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆద%శీ% సంతోష్ కుమార్ గెలుపు కోసం లాలాపేట్ లో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్. సుధా (సుధాకర్), అమర్నాథ్ గౌడ్, జకీర్,కుమార్, జంగయ్య, రాజు,, బ్రహ్మాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఇంటింటికి తెలియజేస్తూ ప్రచారాన్ని నిర్వహించామన్నారు. 6 గ్యారంటీలను ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారని వారు పేర్కొన్నారు. స్థానికుడైన ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.



## పేదలకు అందాల్సిన పథకాలను పెద్దలకు, బంధువులకు
## పంచిన ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి
## ఎల్బీనగర్ బిజెపి కార్పొరేటర్ల ఆరోపణ

ఎల్బీనగర్ ,24 నవంబర్ బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ల లో అవకతవకలు జరిగాయని ఎల్బీనగర్ బిజెపి కార్పొరేటర్ లు ఆరోపించారు. ఎల్.బి నగర్ లోని జిల్లా కార్యాలయంలో బీజేపీ ఎల్.బి నగర్ అసెంబ్లీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదలకు దక్కాల్సిన డబల్ బెడ్రూంలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులకు తన బంధువులకు కార్ డ్రైవర్లకు పని మనుషులకు వంట మనుషులకు ఇవ్వడం విడ్డూరంగా ఉందని కార్పొరేటర్లు ప్రశ్నించారు. పేదలకు అందాల్సిన పథకాలను పెద్దలకు పంచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని చిత్తుగా ఓడగొట్టాలని కోరారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఈ డబల్ బెడ్రూంల కేటాయింపులో పూర్తి విచారణ జరిపిస్తామన్నారు. బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అవినీతి మయంలో కూరుకపోయిన ఎల్బీనగర్ ను గో మూత్రంతో శుభ్ర చేయబోతున్నామన్నారు. ప్రజా ప్రతినిధులుగా తాము అప్లికేషన్ పెట్టుకున్న ఏ ఒక్క వ్యక్తికి కూడా డబల్ బెడ్ రూమ్ రాలేదని, కానీ అధికార దుర్వినియోగం చేస్తూ తన ఇంటి పని మనుషులకు,బంధువులకు, కారు డ్రైవర్ లకు డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సుదీర్ రెడ్డి దని విమర్శించారు . బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి తన అధికారంను అడ్డం పెట్టుకొని చేసిన అవినీతి అక్రమాలను దశలవారీగా విడుదల చేస్తామని కార్పొరేటర్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహ రెడ్డి , వంగ మధుసూదన్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి , పవన్ కుమార్ , చింతల అరుణ సురేందర్ యాదవ్ , ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి , వానపల్లి శ్రీనివాస్ రెడ్డి , కొత్త రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మనికేశ్వరి నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆలకుంట హరి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24... బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగల పద్మారావు మద్దతుగా అలకుంట హరి ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ మానికేశ్వర్ నగర్ లో డోర్ టు డోర్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ తీసుకువచ్చిన మేనిఫెస్టోను ఇంటింటికి పంపిణీ చేస్తూ బీఆర్ఎస్ సంక్షేమం,అభివృద్ధి లను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆలకుంట హరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మూడోసారి గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తా
## ప్రజల రుణం తీర్చుకుంటా... అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం
## సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో
## వెలుగులు... కార్మికుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
## సారపాక ఐటీసీ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు,
## టిడిపి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న
## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

సారపాక,నవంబర్,24, వార్త మిర్రర్ ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి గేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచారంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు టిడిపి మండల నాయకులతో కలిసి, పాల్గొన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కరపత్రాలను ఐటిసి కార్మికులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి గెలిస్తే మరింత అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారన్నారు 24 గంటల ఉచిత విద్యుత్ రైతుబంధు రైతులను కల్యాణ లక్ష్మి తో ఆడపిల్ల తల్లిదండ్రులను పెన్షన్ తో వృద్ధులు ఆదుకుంటున్నారని వివరించారు ఇంక అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు, కొత్త బిచ్చగాడిలా ప్రతిపక్ష నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు, ప్రతిపక్ష నాయకులు మాటలను నమ్మి ఎవరు కూడా మోసపోవద్దని ఆయన సూచించారు, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా కార్మికులకు అనేక పథకాలు అందిస్తూ కార్మికుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు, ఈనెల 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని ఆయన కోరారు..



## పినపాక మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం ప్రభంజనం
## రేగా కాంతారావు రెక్కలు ఇరిగే... పాయంకు పగ్గాలు ఇచ్చిన ప్రజలు
## సుమారుగా 1000 బైకులతో ర్యాలీ
## కాంగ్రెస్ సునామి సుడిగాలిలో కొట్టుకొని పోవడం ఖాయం
## రేగా వద్దు...పాయం ముద్దు అంటున్న ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 24(వార్త మిర్రర్):పినపాక మండలం లో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ప్రభంజనం కొనసాగింది.సీతారాంపురంలో ప్రారంభమైన పాయం వెంకటేశ్వర్లు ప్రభంజనం బయ్యారం క్రాస్ రోడ్, బలాపురం, పోట్లపల్లి మల్లారం, జానంపేట పాండురంగాపురం దిగినేపల్లి, జగ్గారం, టీ కొత్తగూడెం, పాత రెడ్డిపాలెం, వెంకట్రావుపేట మొదలైన ప్రాంతాలలో ర్యాలీ కొనసాగుతుంది. పినపాకలో హస్తం గెలుపును ఆపడం ఎవరి సాధ్యం కాదని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.టిడిపి, సీపీఐ ,టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తన రోడ్ షోని అభిమానులు, కార్యకర్తల సందడితో నినాదాలతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కొనసాగించారు. ప్రతి గ్రామంలో గ్రామ దేవతల వద్ద పూజలు ఆచరించి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను వివరిస్తూ ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉపయోగించాలని అన్నారు. గడచిన పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కానీ కెసిఆర్ కుటుంబం ధనిక కుటుంబం గా అవతారం ఎత్తిందని తెలంగాణ ప్రజల ఆలోచనలను ఆశలను అధికారం రూపంలో వాడుకొని మాయమాటలతో తమ పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అన్నారు.మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి,ఇందిరమ్మఇండ్లు,యువ వికాసం,చేయూతమరియు వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు.గతంలో తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు మరొకసారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు,ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేసి తాను అభివృద్ధి చెందారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా తనను బలపరిచిన మిత్ర పక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు చందా సంతోష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, పాకాలపాటి పెద్దబ్బాయి, వైయస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు బుర్ర సోమేశ్వర్ గౌడ్,నియోజకవర్గ నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిక
## రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బు శ్రీనివాస్ భగత్ సీనియర్ నాయకుడు పంజాల రమేష్ బెలిదె శ్రీనివాస్ మహిళా నాయకురాలు ఎల్లంకి పూజిత తదితర నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు వీరి చేరిక వల్ల వలిగొండ బీఆర్ఎస్ పార్టీలో కొంత మెజారిటీ వచ్చే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు, భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి నీ ముచ్చటగా మూడోసారి గెలిపించాలని వారు కోరారు అనంతరం,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్సం రమేష్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గూడూరు శేఖర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పల్సం రాజు పట్టణ అధ్యక్షుడు మేతే సాంబ సీనియర్ నాయకుడు గంగాధరి రాములు పొలపాక బిక్షపతి ముసుకుంట్ల అశోక్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పీజీఎం.కామ్ పరీక్షఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 24.శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ ఎం కామ్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ పీజీ కళాశాల విద్యార్థులు మరోసారి విజయకేతనం ఎగురవేశారు. ఎం కామ్ కంప్యూటర్స్ రెండవ సెమిస్టర్ విభాగంలో పిట్టల వందన 7.38 జిపిఏ , రాణవేణి శృతి 7.02 జిపిఏ , ఎం కామ్ కంప్యూటర్స్ నాలుగవ సెమిస్టర్ విభాగంలో చింతామణి కావ్య శ్రీ 7.26 సిజిపిఏ ,ఆదే రజిని 6.98 సిజిపిఏ ,దానవేణి వందన 6.9 సిజిపిఏ ,ఎం కామ్ జనరల్ రెండవ సెమిస్టర్ విభాగంలో కొత్తూరి మనీషా 6.88 జిపిఏ, కటుకం నవ్య 6.68 జిపిఏ , ఎం కామ్ జనరల్ నాలుగవ సెమిస్టర్ విభాగంలో పేట శుభ దర్శిని 6.58 సిజిపిఏ సాధించి యూనివర్సిటీలోనే ఉత్తమ ఫలితాలను సాధించారు .కాగా ఉత్తమ జిపిఏ మరియు సిజిపిఏ సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.



## మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తాం షహీన్ నగర్ లొ పర్యటించిన కె ఎల్ అర్

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 24 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డిపాదయాత్ర చేసుకుంటూ ముస్లిం మైనారిటీ సహోదరులు సమస్యలు తెలుసుకొని మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్పు చేసి మీకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తాం అని %ెవ% ఎల్ అర్ హామీ ఇచ్చారు....



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మహ్మదాబాద్ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్‌బీయాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖ రెడ్డి, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోదు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేయాలన్నారు.....అవినీతి కుటుంబ పాలన అంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని సూచించారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గస్థాయి వరకు మీరంతా కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని వివరించారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మునుగోడు అభివృద్ధి సిద్దిపేట, సిరిసిల్లలాగా మెరుగుపరిచే విధంగా నేను మీకు తోడుగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పట్నం నియోజకవర్గాన్ని శాసిస్తున్న ఓటర్లు

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 24 అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగతున్న అసెంబ్లీ ఎన్నికలో విజయంపై రాజకీయ పార్టీలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా నియోజకవర్గ ఓటర్ల వ్యవహార శైలి కనిపిస్తోంది. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలలో ఓటర్ నాడీ అంత చిక్కడం లేదు. దాంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులలో టెన్షన్ నెలకొంది. జయపజయాలను రాజకీయ పార్టీలు సైతం అంచనా వేయలేకపోతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, టీఆర్ఎస్ హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా బీసీ అభ్యర్థులు ఇక్కడ గెలుపొందడం లేదు. కానీ గెలుపు ఓటములను శాసించే స్థాయిలో బీసీ వర్గాలు ఉన్నాయి. ఇప్పుడు కూడా ప్రధాన రాజకీయ పక్షాలు బీసీ అభ్యర్థులకు టికెట్ కేటాయించలేదు. ఆ పక్షాలు మాత్రం ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను బరిలోకి దింపారు. 3,27583 మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో గెలుపు కోసం రాజకీయ పార్టీలు చేయని రాజకీయం లేదు. భారీ ఎత్తున ఓటర్లను మభ్య పెట్టేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. మరో 6 రోజుల్లో పోలింగ్ జరగనుంది. నియోజకవర్గ ఓటర్లు మాత్రం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీ అభ్యర్థికి తమ ఓటు వేస్తామన్న స్పష్టతను ఓటర్లు కూడా తెలియజేయడం లేదు. నియోజకవర్గంలో జరుగుతున్న అవకాశవాద రాజకీయాలను నియోజకవర్గ ఓటర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఓటరు చూపు ఎటువైపు ఉంటుందో అంతు చిక్కని పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది. ఈ దఫా ఎన్నికలలో ఓటరు నాడి అంచనాలకు అందని రీతిలో ఉన్నట్లు సమాచారం. కానీ రాజకీయ పార్టీలు మాత్రం జయాపజయాలపై లెక్కలు వేసుకుంటున్నాయి. గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ఉన్న బీసీ సామాజిక వర్గాల నేతలను ఆకర్షించే ప్రయత్నాన్ని ఇదివరకే పూర్తి చేశారు. పోటాపోటీగా ఆ వర్గాల నేతలను తమ పార్టీలలో చేర్చుకున్నారు. నేతలు వెళ్లినా ఆయా సామాజిక వర్గాల ఓటర్లు మాత్రం ఎటువైపు మొగ్గుచూపుకుండా గుంభనంగా ఉన్నట్లు కనిపిస్తోంది. గెలుపు ఏమో గాని మెజారిటీ పై మాత్రం సవాళ్లు విసురుకుంటున్నాయి. అన్ని పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతుండడంతో ఎవరు గెలిచినా మెజారిటీ మాత్రం స్వల్పంగానే ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అత్యంత ఖరీదైన ఎన్నికగా అసెంబ్లీ ఎన్నికలు ఉండవచ్చని తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ప్రతి ఓటును కీలకంగానే భావిస్తున్నాయి. పోలింగ్ దగ్గర పడే కొద్ది ఓటర్లను ఆకర్షించే పనిలో పార్టీలు బిజీబిజీగా గడుపుతున్నాయి. గత ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ ఎస్ స్థానాన్ని ఎలాగైనా గెలవాలని విపక్షాలు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నాయి. గత ఎన్నికలలో ఇబ్రహీంపట్నం ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టారని, ఈ సారి ఎన్నికల్లో మేమే గెలుపొంది తమ పార్టీ గెలుపును పదిలం చేసుకోవాలని కాంగ్రెస్,బిజెపి, సిపిఎం, బీఎస్పీ, యోచిస్తోంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు అంతిమంగా ఏ పార్టీకి పట్టం కడతారన్నది వేచి చూడాల్సిందే......



## గోపరాజుపల్లి లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృత ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడప తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు రాష్ట్రంలో వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని భువనగిరిలో గెలిచేది పైళ్ల శేఖర్ రెడ్డి నేనని వారన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి,గాజుల అంజయ్య,పోలేపల్లి రమేష్ పాలకూరల యాదయ్య గుండు స్వామి పాలకుల ఎల్లయ్య గాజుల వెంకటేశం కట్ట సురేష్ మండిపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల మండలంలో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

### చిట్యాల మున్సిపాలిటీ లోని 10, 11 ,12 వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం





చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల పట్టణంలో ప్రచారంలో 10 11 12 వార్డులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అనంతరం మదీనా మజీద్ దగ్గర జడల ఆది మల్లయ్య మార్కెట్ చైర్మన్ ప్రచారం నిర్వహించారు. గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటుబ్యాంక్ గానే చూశాయి. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటినా మైనారిటీల బతుకులు మారలేదు. వెలుగులు కానరాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నది. షాదీముబారక్, 206 మైనారిటీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు , ఇమామ్, మౌజన్‌కు గౌరవవేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు,రంజాన్ తోఫా,పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలాంటి అనేక కార్యక్రమాలు మైనారిటీల ప్రగతికి మైలురాయిగా నిలుస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చినవేగాక ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తూ మైనారిటీ జీవితాల్లో వెలుగు నింపుతున్నది అని అన్నారు. మీ ఓటును కారు గుర్తుకు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, సింగిల్ విడో వైస్ చైర్మన్ సైదులు, బెల్లి సత్తయ్య,జిట్ట బొందయ్య, ఆవుల ఆనంద్, జిట్ట శేఖర్, జగిని బిక్షం రెడ్డి, చిత్ర కంటి ప్రవీణ్,పోలపల్లిసత్యనారాయణ ,జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కో అప్షన్ మేంబర్ %వీణ%.జమీరుద్దీన్,యాసిన్,షరీఫ్, మునీర్, నిస్సార్,ముజాహిద్ ,ఇస్మాయిల్,బాసీద్,వహీద్,ఉస్మాన్, సమీర్, ఉమేర్, నయీమ్, ఇలియాజ్, సోహెల్,వేణు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.'చిరుమర్తి" ని భారీ మెజార్టీతో గెలిపించా? బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారంచిట్యాల ( ఉరుమడ్ల) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆపార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమనేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్దుడు కోరారు. గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి పిలుపుమేరకు చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆపార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తరుపున ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి చిరుమర్తిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి జరిగిందని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదని విమర్శించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ సిలిండర్ రూ. 400 అందిస్తామని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జిల్లా నాయకులు జనపాల శ్రీను, రూపని యాదయ్య, రూపని భిక్షమయ్య, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ ఎంపిటిసి మర్రి అబ్బయ్య, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్ గౌడ్, మర్రి రాంబాబు, మర్రి అశోక్, అనంతుల శంకరయ్య, గోపాల్, శంకర్, బోయ స్వామి, ఉయ్యాల నరేష్, నడింపల్లి గోపాల్, మర్రి మహేష్, మర్రి అశోక్, నరసింహ రామకృష్ణ లక్ష్మీ నరసింహ రాములు కుమార్ శ్రీశైలం వెంకన్న మధు వెంకటేష్ ఐలయ్య లింగయ్య మల్లేష్ వెంకన్న నాయకులు, కార్యకర్తలు, గుత్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మళ్లీ అధికారంలోకి రాగానే అల్లిపూర్ మండలంగా ఏర్పాటు చేస్తాం

### ఎన్నికల ప్రచారం లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24రాయికల్ మండలం కురుమపల్లి, శ్రీరామ్‌నగర్, సింగరావుపేట, అల్లిపూర్, కిష్టంపేట గ్రామాల్లో శుక్రవారం బిఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత పది ఏళ్ల క్రితం పల్లెలు ఎట్లా ఉండే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పల్లెలు ఎట్లా అభివృద్ధి చెందాయి ప్రజలు గమనించాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా ఉండేందుకు విద్యుత్ ట్రాన్స్?ఫార్మర్లు, కరెంటు స్తంభాలను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు పేదలు, రైతుల కోసం చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలు రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. రైతుబంధు,రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, సీఎం సహాయనిధి , బీడీ పెన్షన్, ఆసరా పెన్షన్ల ద్వారా ఊరూరా అర్హులైన వారందరికీ వందల సంఖ్యలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్న ప్రభుత్వం టిఆర్ఎస్ సర్కార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు పేద కష్టాలు తెలుసు కాబట్టి దేశంలోనే ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ సర్కార్ పెన్షన్లను, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, దళిత బీసీ బందులను అందిస్తుందన్నారు. అర్హులైన మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నెలకు 3000 రూపాయలను అందిస్తామన్నారు. సిలిండర్ ధరను తగ్గించి 500 కే మహిళలకు సిలిండర్లు అందిస్తామన్నారు.ఒకప్పుడు రైతులు కరెంటు, ఎరువులు, విత్తనాల కోసం ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రాత్రి వేళల్లో పొలాలకు నీళ్లు పెట్టేందుకు రైతులు పొలాల వద్దకు వెళ్లాల్సిన పని లేకుండా టిఆర్ఎస్ సర్కార్ చేసిందన్నారు.అలాగే రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందుతున్నాయి అన్నారు. 24 గంటల కరెంటు వల్ల నేను తెలంగాణలో రైతులు మూడు పంటలు పండిస్తున్నారన్నారు. తెలంగాణ రైతులు దేశానికి అన్నం పెట్టే విధంగా తయారయ్యారన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే ప్రజలకు మళ్ళీ కష్టాలు తప్పవు అన్నారు. మూడు గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా? మోటార్లకు మీటర్లు పెట్టే బిజెపి పార్టీ కావాల్నా? మూడు పంటలు పండేందుకు 24 గంటలు కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్ సర్కార్ కావాల్నా ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన పిల్లాడి నుండి ముసలివాడి వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కురుమ పల్లి శ్రీరామ్ నగర్ గ్రామాల్లో రేషన్ షాపులను ఏర్పాటు చేసి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తామన్నారు. విద్య, వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ గురుకులాలను వందల సంఖ్యలో ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. జగిత్యాల లో కూడా మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయడంతో పాటు 650 పడకల ఆసుపత్రి నిర్మించుకుంటున్నామన్నారు. చేనేత కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వ మన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు రైతుల ముసుగులో నాటకాలు ఆడుతుందన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులకు రైతుల పట్ల నిజమైన ప్రేమ ఉంటే ధాన్యం కటింగ్ విషయంలో రైస్ మిల్లుల వద్ద ధర్నా చేయాలన్నారు. అల్లీపూర్ మండలం అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని గెలిచిన తర్వాత అల్లిపూర్ణం మండలంగా ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యుడిగా ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల మధ్యలో ఉండి సేవ చేస్తున్న తనకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు...మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం బిజెపి అభ్యర్థి కేతావత్ లాలు నాయక్

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ ::భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ దేవరకొండ మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతం కలిగిన బీసీలను ఇప్పటివరకి ముఖ్యమంత్రిగా ఏ పార్టీ కూడా ప్రకటించలేదని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకొస్తే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఈ రాష్ట్ర తొలి బీసీ ముఖ్యమంత్రిగా చేసే అవకాశం ఇస్తున్నారని అలాగే మందకృష్ణ మాదిగ ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న గతంలో పరిపాలించిన పాలకులు ఆ ఉద్యమాలకు కమిటీలు వేసి కాలయాపన చేశారే తప్ప వర్గీకరణ చేసే అవకాశం ఉన్న చేయలేకపోయారని బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీలలో వర్గీకరణ తప్పకుండా చేస్తామని మోడీ గారు హామీ ఇచ్చారని అందుకు ప్రజల నుండి విశేష స్పందన బిజెపి పార్టీకి వస్తుందని నియోజకవర్గంలోని ప్రజలందరూ బిజెపి వైపే ఉన్నారని లాలూ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన మోని రాములు అసెంబ్లీ కన్వీనర్ ఎటి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి దావా శ్రీనివాసులు సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ మండల అధ్యక్షులు పబ్బు సైదులు ,అంజి నాయక్ వినోద్ రాథోడ్ మల్లేష్ నాయక్ రాము నాయక్ ఎర్ర బిక్షపతి బాలచందర్ రమేష్ నాగరాజు యశ్వంత్ ఆచారి రవి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు



## ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 30 వేల మెజార్టీతో విజయం సాధించడం ఖాయం

### ఎల్బీనగర్ యాదవ ఆత్మీయ సమ్మేళనంల చాపాల శ్రీనివాస్ యాదవ్ ధీమా

ఎల్బీనగర్ 24 నవంబర్ ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మూడోసారి 30 వేల మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు చాపల శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ మల్లికార్జున నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఎల్బీనగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హనుమాన్ టెంపుల్ మాజీ చైర్మన్ పి. ఈశ్వరమ్మ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన విజయానికి దోహద పడతాయని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా యాదవ కులస్తుల తో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాదని చెప్పారు. ఈ సందర్భంగా చాపల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ కులస్తులు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలను ఉపయోగించు కొని అభివృద్ధి సాధించారని గుర్తు చేశారు. ఎల్బీనగర్లో సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలోనే ఏ ప్రాంతంలో జరగలేదని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ లా నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎల్బీనగర్ పట్ల ఎలాంటి అవగాహన లేదని, ఇది ప్రజలు గమనించాలని యాదవ్ సూచించారు.

# ములుగు ఓ జ్యోతిలా వెలగాలంటే నాగజ్యోతి ని గెలిపించండి

## నాగజ్యోతిని గెలిపించకపోతే
## ఈసారి మీతో నేను పంచాయతీ పెట్టుకుంటా
## గిరిజనేతరులకు పోడుపట్టాలు ఇప్పిస్తా
## ములుగు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కేసీఆర్ కోసం ప్రజలు.
## తల్లిలేదు తండ్రి లేదు.. ములుగు ప్రజలు నా తల్లిదండ్రులు
## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి





వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 24.ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం కేసీఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు.ఇక్కడ కొన్ని పనులు కావాల్సి ఉన్నవి , ప్రస్తుతం ములుగు ఎమ్మెల్యేగా నువ్వు ఏ పార్టీలోనైనా ఉండొచ్చు తప్ప కుండా ముఖ్యమంత్రిని కలవాలి, గవర్నమెంట్‌లో ఉన్నవాళ్లను కలవాలి,మాట్లాడాలి, మీ ఎమ్మెల్యే ఎన్నడూ రాదు, ఏం అడగదు, మాకు తోచినవి, తెలిసినవి , మా పార్టీ నాయకులు చెప్పిన పనులు చేసుడే తప్ప ఆమె వచ్చి ఎన్నడూ అడుగదు అని అన్నారు.ఏం చేసిర్రు మీరు అంటే.. ఏం చేయలేదు, మీ కాంగ్రెస్ పాలనలో మంచినీరు ఇచ్చారా? కాంగ్రెస్ పాలనలో కరెంటు ఇచ్చారా? రైతుబంధు ఇచ్చారా? మరి ఇవాళ ఇవన్నీ మేం ఇచ్చాం కదా? మీ కాంగ్రెస్ కాలంలో పోడు భూములు పంచారా? ఇవాళ మేం పంచినం కదా? మరి ఏం చేశారంటే.. జరగాల్సింది ప్రజల క్షేమం అని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలను కాల్చి చంపుడే కదా..?ఇది ముఖ్యంగా గిరిజన ప్రాంతం. సమస్యలు ఎక్కువగా ఉంటాయి. రోడ్లు, ఇరిగేషన్ అన్నీ నేనే చేసి పెడుతానని వాగ్దానం చేస్తున్నా. బడే నాగజ్యోతి చరిత్ర మీకు తెలుసు, కాంగ్రెస్ రాజ్యం వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తరట. ఇందిరమ్మ రాజ్యంలో ఏం మంచిగుండె. ఎన్‌కౌంటర్లు, కాల్చి చంపుడు.. ఎమర్జెన్సీపెట్టి జైళ్లలో వేసుడే ఉండెకదా? ఓ బానిస బతుకుల్లా ఉండే. అటువంటి దుర్మార్గమైన ఇందిరమ్మ రాజ్యం ఉన్నప్పుడే బడే నాగజ్యోతి తండ్రి ఉద్యమాల్లో పోయి అమరుడైండు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిండు. ఆయన స్వార్థం కోసం రాలేదు. ప్రజల పక్షాన కొట్లాడేందుకు వెళ్లి బలయ్యారు. అలాంటి వ్యక్తి బిడ్డ నాగజ్యోతి. తల్లిలేదు తండ్రి లేదు.. ములుగు ప్రజలు నా తల్లిదండ్రు లని చెప్పింది. నేను మీ అందరినీ కోరుతున్నా.ఆమె కష్టపడి చదువు కున్నది. ఉన్నత విద్యా వంతురా లుగా ఎదిగింది. సర్పంచ్‌గా పని చేసి ఇవాళ జిల్లా పరిషత్ చైర్మన్ హోదాకు వచ్చింది అన్నారునాగజ్యోతిని గెలిపించకుంటే నేను మీతో పంచాయితీ పెట్టుకుంట అని అన్నారు.నేను మీ అందరినీ కోరేది నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా గ్యారంటీగా వెలుగుతుంది. నాగజ్యోతిని గెలిపిస్తే నేను ఇక్కడే రెండురోజులు క్యాంప్‌లో ఉంటాను. నేను స్వయంగా మీతోని మాట్లాడుతాను. ఎక్కడ ఏం అవసరాలున్నయో వంద శాతం చేసే బాధ్యత నాది అని మనవి చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీ వాళ్లు గెలిచేది లేదు సచ్చేది లేదు.నేను ఇప్పటికీ 80 నియోజక వర్గాలను తిరిగాను ,ఇంకో 20 తిరిగితే అయిపోతది. ఎక్కడ కాంగ్రెస్ ఏం గాలి లేదు తుస్సుమన్నది. అది వచ్చేది లేదు. సచ్చేది లేదు. గత ఎన్నికలల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి నీ గెలిపించకుంటే నేను మీ మీద అలుగలేదు, అభివృధి చేశాను, ఇప్పుడు మాత్రం పంచాయితీ పెట్టుకుంటా. ములుగు అభివృద్ధి కావాలంటే గవర్నమెంట్ ఉండే పార్టీ గెలిస్తేనే మంచి లాభం జరుగుతుంది. పనులు ఎక్కువ జరుగతయ్. ఆమె ఇక్కడే పుట్టింది.. ఇక్కడే పెరిగింది. కుటుంబ త్యాగాలు మీకు తెలుసు. అందరూ బడే నాగజ్యోతిని దీవించండి. మీకు కావాల్సిన పనులన్నీ చేసిన పెడుతాను అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. గిరిజనేతలకు సైతం పోడు భూముల పట్టాలు.గిరిజనేతలకు సైతం పోడు భూముల పట్టాలు ఇప్పిస్తామని ఆయన ప్రకటించా రు, సమ్మక్క సారక్క తల్లులు ఉండే ఈ నేలకు వందనం చేస్తున్నాను. అమ్మా సమ్మక్క తల్లి, సారక్క తల్లి మా తెలంగాణ మాకు వచ్చేటట్టు చూడాలంటూ ఆ తల్లులకు అనేకసార్లు బంగారం ఇచ్చాను. అంతకు ముందు మన జాతరకు ఆదరణ లేకుండే. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ప్రతి సంవత్సరం రూ.80కోట్ల నుంచి రూ.100కోట్లు ఖర్చుపెట్టుకుంటూ రాష్ట్రస్థాయిలో బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నాం. ఇంకా దాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. జాతరకు వచ్చే రోడ్లు సైతం సరిగా లేకుండే. ఒకసారి జాతరకు నేనే వస్తే ట్రాఫిక్ జామ్‌లో రాత్రంతా ఇరుక్కుపోయిన. ఆ తర్వాత మూడునాలుగు రోడ్లు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొద్దిగా మేలుగా పరిస్థితులు కనిపిస్తున్నయ్. ఇంకా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేద్దాం అన్నారు.గిరిజన ప్రాంతాల్లో త్రీ ఫేజ్ కరెంటు..ములుగు నియోజకవర్గంలో పోడు భూముల సమస్య ఉండేది. 48,161 ఎకరాల పోడు భూములు పంపిణీ చేశాం. భూములు పంపిణీ చేయడంతో పాటు కేసులను ఎత్తివేశారు. రైతుబంధు పెట్టడంతో పాటు బీమా చేయించాం. గిరిజన ప్రాంతాల్లో త్రీ ఫేజ్ కరెంటు కనెక్షన్ లేకుండనో.. ఆ కనెక్షన్లు ముమ్మరంగా ఇస్తున్నరు. ఇలా పోడు భూముల సమస్య ఇంచుమించు చేసుకున్నాం. కొందరు గిరిజనులు కానివారికి పోడు భూములు ఉన్నాయి, వాళ్ల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. అది కేంద్రం చేతుల్లో ఉంది. నేను మీకు మాట ఇస్తున్నా. తప్పకుండా ఎన్నికల తర్వాత గిరిజనేతర పోడు భూముల రైతులకు సైతం పట్టాలు ఇప్పిస్తాం అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా, పోయిన ఎలక్షన్లలో ములుగు వచ్చి మాట్లాడాను మీరందరూ అప్పుడు ములుగు జిల్లా కావాలని కోరారు. నేను మాట ఇచ్చాను. ఇక్కడ ఎమ్మెల్యేలను ఓడగొట్టారు. అయినా నేను మాట తప్పలేదు. నేను మీ మీద అలగలేదు. ఆ రోజు అన్న మాటను నిలబెట్టుకున్నా. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలి కదా? ములుగు నాది కదా? తెలంగాణలో ఏ ఊరైనా, ఏ పల్లె అయినా బాగుపడితే కేసీఆర్‌కు గౌరవమే కదా? తెలంగాణ తెచ్చింది ఎందుకు ? తెలంగాణలో నవ్వేటోని ముందు జారిపడొద్దు కదా? ప్రజల కోరిక నెరవేరాలని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం.. తప్పకుండా వందశాతం ములుగు జిల్లాను చేశాం.మీ దగ్గరికి ఇవాళ ఆఫీసులు వచ్చాయి. జీవితంలో ఎన్నడైనా అనుకున్నామా ములుగుకు మెడికల్ కాలేజీ వస్తుంది అని, ములుగులో మెడికల్ కాలేజీ అంటే 400 పడకల ఆసుపత్రి వస్తుంది. దాంతో నర్సింగ్ కాలేజీ వస్తది. పారామెడికల్ కాలేజీ కోర్సులు వస్తాయి. చక్కని వైద్య సదుపాయాలు వస్తాయి. గతం లో నేను వచ్చినప్పుడు వరదలు వచ్చాయి. ఆ సమయంలో రామన్నపేట ప్రాంతం అంతా వచ్చి నేను తిరిగారు దానికి అను గుణంగా అభి వృది పనులు చేశాను ఏటూరు నాగారం లో డయాలసిస్ సెంటర్ లేదని నాకు అప్పుడు చెప్పారు. వెంటనే హెల్త్ మినిస్టర్‌కు చెప్పి అక్కడ ఓ డయాలసిస్ కేంద్రం పెట్టించాం. ఇప్పుడు ఆ సదుపాయం వచ్చింది అన్నారు. నాగజ్యోతిని అధిక మెజార్టీతో తప్పకుండా గెలిపిం చాలని ఆయన అన్నారు.



## కార్మిక వ్యతిరేక బిజెపి,బీఆర్ఎస్ లను ఓడించాలి
## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ :కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న చట్టాలను నీరుగారుస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం చట్టాల అమలు చేయకుండా కార్మికులను శ్రమ దోపిడీ గురు చేస్తున్నారని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న ఇంకా కాంట్రాక్టు వ్యవస్థ కొనసాగుతుందని అన్నారు .కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న బిజెపి బీఆర్ఎస్లను ఓడించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జూలూరు వెంకట్రాములు మండల కార్యదర్శి ఆలమోని మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు నీలా వెంకటయ్య, శ్రీను, జాకీర్, కమలాకర్ ,అంజి ,సాయిలు, వెంకటనారాయణ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.



## సబితమ్మ తోనే మహేశ్వరానికి భరోసా
## సీపీఐ పార్టీకి రాజీనామా చేసి యువ నాయకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ గోపాల్

వార్త మిర్రర్ నవంబర్ 24 : ఎన్ టి ఆర్ నగర్,భగత్ సింగ్ నగర్ పేజ్ 1,2 లేనిన్ నగర్ లకు చెందిన సీపీఐ పార్టీ నేతలు,యూత్,ప్రజా సంఘాల నేతలు సరూర్ నగర్ డివిజన్ అశోక ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ లో చేరారు.పెద్ద సంఖ్యలో అనుచరులతో కలిసి కార్తీక్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా గోపాల్ గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉండే సబితా ఇంద్రారెడ్డి గారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలుస్తున్న సబితా ఇంద్రారెడ్డి గారిని గెలిపించుకుంటామన్నారు.యువ నాయకులు,బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి ఎంతో గొప్పదని,బిఆర్ఎస్ మద్దతుగా పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సభ విజయవంతంతోనే గెలుపు ఖాయం అయిందని పేర్కొన్నారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని,కారు గుర్తుపై ఓటు వేసి సబితమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.పార్టీలో చేరిన వారిలో సీపీఐ ఎన్టీఆర్ నగర్ యూనిట్ కార్యదర్శి ఇస్మాయిల్ ,సభ్యులు,భగత్ సింగ్ నగర్ పేజ్ 1 యూనిట్ కార్యదర్శి మహబూబ్,హఫీజ్,కార్యవర్గం,పేజ్ 2 కార్యదర్శి పాపయ్య,మాజీ కార్యదర్శి నూర్ జహ,లెనిన్ నగర్ యూత్,మాస్ ఆర్గనైజేషన్,చింతల్ కుంట వీకర్ సెక్షన్ కు చెందిన నేతలు పాండు,ప్రకాష్,శ్రీను, శ్రావని,అంబేడ్కర్ నగర్ యూత్ నాయకులు సంపత్ కుమార్,నరేష్,నవీన్ కుమార్, శశిధర్, బాగిరెడ్డి,విజయ,సరిత,అనూష,శివపెద్ద సంఖ్యలో వారి అనుచరులు ఉన్నారు.




## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు మోసపూరితం
## ఐదు గ్యారంటీలతో కర్ణాటక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది
## మహేశ్వరం ఎమెల్యే అభ్యర్థి పి. సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 24 : శుక్రవారం కందుకూరు మండలంలోని నేదునూరు, దాసర్లపల్లి, సాయి రెడ్డి గూడ, ముచ్చర్ల, దెబ్బడగుడా, కందుకూరు మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల సభల్లో మంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి కర్ణాటక ప్రజలు అధికారాన్ని అప్పగిస్తే ప్రజలకు నరకం చూపిస్తున్నారని మంత్రి ఆరోపించారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర చేతిలో వైకుంఠం చూపారని, నేడు ఆ పథకాలను అమలు చేయలేక నరకం చూపుతున్నారని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ఫెయిల్యూర్ మోడల్‌ను మెడలో వేసుకుని తెలంగాణకు వస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం కర్ణాటక మోడల్ అమలు చేస్తామని చెప్తుంటే నవ్వొస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు గెలిచేవరకు ఒక్క ఛాన్స్ చెప్పి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కబుర్లు చెబుతున్న కాంగ్రెస్, బి జె పి నాయకులు ముందుగా తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేసి చూపిస్తే బాగుంటుందని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్, బి జే పి అభ్యర్థులు డబ్బు సంచులతో గెలవాలని చూస్తున్నారని, వారి ప్రయత్నాలను ప్రజలు వమ్ము చేస్తారని పేర్కొన్నారు. నా వెనుక ఉన్న ప్రజా బలం, బలగం ముందు వారి ఆటలు సాగవని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో వైపు సందర్భం దొరికిన ప్రతీ సారి తెలంగాణపై విషం చిమ్ముతున్న మోదీ వైఖరిని కూడా అర్థం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా ఇచ్చిన మోదీ దేవుడని బి జె పి నాయకులు అంటున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం చేసింది కేసీఆరేనని, ఇకముందు చేయబోయేది కూడా కేసీఆరేనని పేర్కొంటూ మళ్లీ బి అర్ ఎస్ పార్టీని గెలిపించి కేసీఅర్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాల్ని ప్రారంభించి రైతుల్ని ఆదుకున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతులకు కల్పిస్తున్న భీమా సౌకర్యం మాదిరిగానే ఇతరులకు ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించబోతున్నారని మంత్రి పేర్కొన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలందరికి సన్న బియ్యం అందించబోతున్నామని మంత్రి తెలిపారు. ప్రతి పేద మహిళలకు నెలకు 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించబోతున్నామని, అదేవిధంగా 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. అసరా పెన్షన్ ను 5016 కు పెంచబోతున్నామని, అన్ని వర్గాల ప్రజలు బి అర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.



## నిరుపేద అనాథ యువతకి ఆర్థిక సాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్యా అనే యువతి వివాహానికి ఖర్చుల నిమిత్తంవిశ్వశాంతి హై స్కూల్ అధినేత మచ్చ గంగాధర్, పది వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. సందర్భంగా యువతి బంధువు మాట్లాడుతూఅమ్మ నాన్న లు మరణించడంతో అనాథగా పేదరికంలో ఉన్న యువతి కిస్వచ్ఛందంగా ఎలాంటి లాంఛనాలు లేకుండా వివాహం చేసుకుంటానని ఓ యువకుడు ముందుకు రావడంతో పెళ్లి చేయ నిర్ణయించామనివివాహ ఖర్చుల నిమిత్తం దాతల ఆర్థిక సహాయం కోరి ఉన్నామని మానవత్వంతో దాతల పెండ్లి ఖర్చుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వం స్పందించిన మచ్చ గంగాధర్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకడ కుంట్ల జగదీశ్వర్,పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ నాలుగున్నర లక్షల జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు..... సినీనటి విజయశాంతి
## సికింద్రాబాద్ సమస్యల పరిష్కారం కోసం ఆదం సంతోష్ ను గెలిపించాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24.... నాలుగున్నర లక్షల జీతం తీసుకుంటూ ఫామ్ హౌస్ కి పరిమితమైన సీఎం కేసీఆర్ రానున్న ఎన్నికల్లో గద్దెది%శీ%చాలని సినీనటి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ విజయశాంతి అన్నారు. శుక్రవారం సాయంత్రం అడ్డగుట్ట డివిజన్ జరిగిన రోడ్ షో లో ఆమె హాజరై ప్రసంగించారు. రెండుసార్లు తెలంగాణ సెంటిమెంటుతో సీఎం అయిన కేసీఆర్ మూడవసారి కూడా అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని ఆమె వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయలేదని రాములమ్మ ప్రశ్నించారు.. ఇన్ని సంవత్సరాల తర్వాత స్థానికుడైన ఆదం సంతోష్ కు టికెట్ రావటం అడ్డగుట్ట ప్రజల అదృష్టమన్నారు. సంతోష్ కుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని విజయశాంతి కోరారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి సంతోష్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజయశాంతి కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ను గెలిపించాలని ఆమె రోడ్ షో హాజరైన మహిళలతో ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుట్టలో పదివేల డబల్ బెడ్ రూమ్ ఎక్కడని 50 పడకల ఆసుపత్రి నిర్మాణం ఏమైందని ఆయన స్థానిక శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను ప్రశ్నించారు. అడ్డగుట్ట సమస్యల పుట్టగా మారిందన్నారు. తనకి ఓటేస్తే 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తారని హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. హస్తం గుర్తు ఓటు వేయాలని కిరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ఆదం ఉమాదేవి, ఆదం విజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలు ఆద%శీ% సృజన్ కుమార్, ఘంటాసాగర్, కొండలు కృష్ణారావు, సిపిఐ నేత శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ కమిషనింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మిర్యాలగూడ, నవంబర్ 24:- ( వార్త మిర్రర్ )మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ కమిషనింగ్ ను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్నన్ శుక్రవారం సందర్శించి కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. పరిశీలన పూర్తి అయిన అనంతరం స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈవిఎంలను భద్రపరచడంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.ఆయన వెంట స్థానిక ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి బి. చెన్నయ్య, డిఎఓ పి. రాధ, మిర్యాలగూడ, మాడగులపల్లి తహశీల్దార్లు హరిబాబు, ఎండి.జమీరుద్దిన్, డిప్యూటీ తహశీల్దార్లు హాజి షరీఫ్, కల్పన, ఎస్ఎ జాని షరిఫ్ లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీతోనే దళితులు ధనికులుగా సాధ్యం
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ ::రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళితుల అభివృద్ధి లో ముందంజలో ఉంటారు అని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు.దేవరకొండ పట్టణంలో పట్టణ అధ్యక్షులు పొట్ట మురళి అధ్యక్షతన జరిగిన దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రామావత్ రవీంద్ర కుమార్ కి ఓటు వేసి దళితులంతా భారం మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నవంబర్ 30 తేదిన కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో రవీంద్రన్న ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, సల్వాది పెద్దలు, తరుణ్,అంజి,ప్రశాంత్,రాఘవేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు..

# సిపిఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు ను గెలిపించండి

## అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్




నడిగూడెం:వార్త మిర్రర్, నవంబర్,24వ్యవసాయ కార్మిక ఉద్యమ నేత, ప్రజా ఉద్యమకారుడు కోదాడ నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మట్టి పల్లి సైదులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు.శుక్రవారంనడిగూడెం మండల పరిధిలోని నడిగూడెం,రామాపురం,తెల్లబెల్లి, ఏకే పేట,రత్నవరం,వల్లపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమతోన్మాద బిజెపిని ఓడించాలని,ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజల వెన్నంటి ఉండే సిపిఎం అభ్యర్థి మట్టి పల్లి సైదులు ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టులకు ఓట్లు లేవు గెలవరని అన్న వారికి ఎర్ర జెండా సత్తా ఏమిటో చూపించాలని అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం బిఆర్ ఎస్ తో జతకట్టామనివారు అన్నారు.కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల హక్కుల కొరకు పోరాడింది కమ్యూనిస్టులేననివారు అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం తెచ్చింది కమ్యూనిస్టులేనని అన్నారు. దేశ చరిత్రలో రైతు వ్యతిరేక చట్టాలను బే శరత్ గా ఉపసంహరించుకొని రైతు పోరాటాల ఎదుట ప్రధాని మోడీ మెడలు వంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. కోదాడనియోజకవర్గంలో సాగునీటి కై త్రాగునీటి కై పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు పోరాటం వలనే గ్రామాలలో ఇండ్ల స్థలాలు దక్కాయని అట్టి స్థలాలను చిన్నాభిన్నం చేశారని అన్నారు. సిపిఎం కోదాడ అభ్యర్థి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూఅసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలోకార్మికుల,కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలం మెత్తుతారన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నఅన్నిటికి పేదల జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు.దానికి ప్రధాన కారణంప్రజలు కమ్యూనిస్టు పార్టీలుఎన్నుకోకపోవడం మూలంగా పేదల బ్రతుకులు మారట్లేదు అన్నారు. పేదల బతుకులు మారాలంటేసిపిఎం అభ్యర్థి అయినతనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు రాగానేకాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలుఓట్ల కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారని అన్నారు. అవకాశ వాద విధానాలకు పాల్పడుతున్న పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్య పరిష్కారం కోసం పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుదేవరం వెంకటరెడ్డి, మద్దెల జ్యోతి , సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొండా సత్యనారాయణ, రైతు సంఘంజిల్లా నాయకులుఏనుగుల వీరాంజనేయులు,బచ్చలకూర స్వరాజ్యం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారసాని వెంకటేశ్వర్లు,ఆరె రామకృష్ణారెడ్డి,షేక్ సైదా హుస్సేన్, మండల కమిటీ సభ్యులు బీరవల్లి సుధాకర్ రెడ్డి, కోరుట్ల శీను, సైదులు, షేక్ సైదా హుస్సేన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుకాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## కుంభం గెలుపును కోరుతూ మత్యగిరి గుట్ట పాదాల చెంత ప్రత్యేక పూజలు

### రాష్ట ప్రధాన కార్యదర్శి భువనగిరి ఇంచార్జ్ ఎలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో మత్స్యగిరిగుట్టలో పాదాల వద్ద ప్రత్యేక పూజలు,కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపొందాలని,గడపగడపకు యువజన కాంగ్రెస్,శుక్రవారం రోజున వలిగొండ మండలంలో అరూరు,మత్స్యగిరి గుట్ట గడపగడపకు యువజన కాంగ్రెస్ నినాదంతో,ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భువనగిరి ఇంచార్జ్ వేలిమినేటి సురేష్ హాజరు కావడం జరిగింది,డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను 6 గ్యారెంటీ పథకాలను ప్రచారం చేయడం జరిగింద,భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని, అదేవిధంగా రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి రెండు లక్షల రైతు రుణమాఫీ వరి పంటకు కనీస మద్దతు ధరకు బోనస్ 500 రూపాయలు అదేవిధంగా కౌలు రైతులకు రైతుబంధు 12,000 వేల రూపాయలు భూమి ఉన్న రైతులకు సంవత్సరానికి 15, 000వేల రూపాయలు రైతుబంధు ప్రతి రైతుకు ఇస్తామని చెప్పారు,రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని,మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి,అని,కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలియజేసి ప్రతి ఒక్క ఓటర్ మహాశయులను వేడుకున్నారు,రాష్ట్ర ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపు,ఈ కార్యక్రమంలో యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు రేకమత్యగిరి ఎర్ర సాయి గౌడ్ మాటూరి సాయి గౌడ్ బత్తిని వెంకటేష్ గౌడ్ మధు యాదవ్ మీసాల మత్స్యగిరి జింకల నాగరాజు సుంకరి మహేష్ కసర్బైన వెంకటేష్ మహేష్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ యాదవ్ తుమ్మల శ్రీనివాస్ బందారు నరసింహారెడ్డి పోలేపాక చెమ్మయ్య కనుక చారి అంజయ్య చారి తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నంలో బిజెపి పార్టీకి ప్రజల ఆదరణ

### మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

అబ్దుల్లాపూర్ మెట్టు, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఇబ్రహీంపట్నం అభ్యర్థి నోముల దయానంద గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపూర్, కొత్త గూడ క్రాస్ రోడ్, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, అనాజ్ పూర్, ధర్మన్నగూడ, గండి చెరువు, లష్కర్ గూడ, ఇనాంగూడ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుటుంబ అవినీతి పార్టీలతో ప్రజాస్వామానికి పెద్ద ప్రమాదమని, అలాంటి పార్టీలకు ఓటు వేసే ప్రజాస్వామ్యం బతకదన్నారు. ప్రతి గ్రామంలో బిజెపికి ప్రజలు బ్రహ్మరథం పదుతున్నారని అన్నారు. ప్రజలు బిజెపి పార్టీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, జంగమయ్య గౌడ్, పాపయ్య గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, బొడిగె గోవర్ధన్, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, నిట్టు శ్రీశైలం, యాదగిరి, మండల అధ్యక్షురాలు సురేఖ, మీనాక్షి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, ముత్యాల మహేందర్ పాల్గొన్నారు.



## ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదు...ప్రజల ఐదేళ్ల భవిష్యత్తు

### తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

వార్త మిర్రర్ సిద్దిపేట ప్రతినిధి నవంబర్ 24సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రోడ్ షో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ లో ఆస్పత్రులు పెట్టి దొక్కుబుకున్న డబ్బులను ఇక్కడకు వచ్చి నాయకులను డబ్బు సంచులతో కొనాలని చూస్తున్నారు. కానీ మానకొండూర్ నియోజకవర్గ ప్రజలను కొనలేరని, ప్రజలంతా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. కర్ణాటకలో గత బీజేపీ పాలనలో 9 గంటల కరెంట్ ఇస్తే కాంగ్రెస్ వచ్చిన తర్వాత 4, 5 గంటలు మాత్రమే ఇస్తుంది. తమ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయిందని అక్కడి రైతులు చెప్తున్నరు.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 3 గంటలు కరెంట్ చాలు అంటున్నడు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 5 గంటలు చాలు అంటున్నడు కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? కరెంట్ కావాలంటే కారుకే గుద్దాలికేసీఆర్ రాకముందు వ్యవసాయం దండగ అన్నరు. పిల్లను కూడా ఇచ్చేటోళ్లు కాదు. మందు బస్తాలు కావాలంటే చెప్పులు లైన్లో పెట్టిన దుస్థితి. పెట్టుబడి సాయం కావాలంటే 3 రూపాయలు, ఐదు రూపాయల వడ్డీకి తెచ్చుకున్నం. కేసీఆర్ వచ్చిన తర్వాత కరెంట్ ఇచ్చిండు. పెట్టుబడి ఇచ్చిండు. చెరువులు మంచిగ చేసిండు. నీళ్లు ఇచ్చిండు. విత్తనాలు ఇచ్చిండు. పంట పండిన తర్వాత గింజ వదలకుండా కాంటాలు పెట్టి కొన్నడు. నాటి సమైక్య పాలనలో కూలీ పనులు దొరకడం లేదని చెప్పేటోళ్లు. కానీ ఇప్పుడు కూలోళ్లు దొరకుతలేరని అంటున్నరు. వేరే రాష్ట్రాల నుంచి మగవాళ్లు వచ్చి వరి నాట్లు వేస్తున్నరు.గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుకు సాయం చేయలేదు. రైతు దగ్గరే డబ్బు వసూలు చేసింద్రు. కానీ రైతుకే తిరిగి డబ్బు ఇచ్చిన ఒకే ఒక వ్యక్తి కేసీఆర్.రైతు బంధును కాపీ కొట్టింద్రు. కాంగ్రెసోళ్లు రైతుకు 15 వేలు ఇస్తమంటున్నరు. కానీ కేసీఆర్ మాత్రం ఎకరాకు 16 వేలు ఇస్త అంటున్నడు. కాంగ్రెస్ మోసాన్ని రైతులు గ్రహించాలి. కర్ణాటక రైతులు మోసపోయినట్టు తెలంగాణ రైతులు ఆగం కావద్దు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రైతు బంధుకు ఎగనామం పెట్టింది. ఐదు గ్యారంటీల్లో యువశక్తి పథకం ఇంకా ప్రారంభించలేదు. కారణం ఏంటంటే ఖజానా ఖాళీ అని చెప్తున్నరు.తెలంగాణను కాంగ్రెస్ ఇవ్వలే. తెలంగాణ గాంధీ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు కొట్లాడి సాధించుకున్నరు. కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు ఇస్తుంటే కర్ణాటకలో రూపాయి కూడా ఇవ్వట్లేదు.2 వేల పింఛన్ను కేసీఆర్ 5 వేలు ఇస్తా అంటున్నడు.కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం ఇస్తానని కేసీఆర్ చెప్తుండు.కర్ణాటకలో కాంగ్రెస్ గెలవంగనే కరువు పడ్డది. తిండి గింజలు లేక బియ్యం కావాలని మనల్ని బతిమాలుడుతున్నరు. అంటే మనం అభివృద్ధి అయినట్టా? కానట్టా? మూడో సారి గెలిస్తే అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తాం. బీజేపీ పెంచిన గ్యాస్ సిలిండర్ ధరని తగ్గించి రూ. 400 కే ఇస్తాం మహిళల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సౌభాగ్య లక్ష్మి అనే కొత్త పథకాన్ని తీసుకొస్తున్నారు. ప్రతీనెలా 3 వేల రూపాయలను వారి బ్యాంకు అకౌంటులో వేయాలని నిర్ణయం తీసుకున్నారు.భూమి ఉన్న వారికి రైతు బంధు పెంపు, లేని వారికి 5 లక్షల బీమా అమలు చేస్తాం.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ ఆర్నెల్లకు ఒక సీఎం మారుడు మాత్రం పక్కా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల ,జడ్పీటీసీ కనగండ్ల కవిత ,మండల అధ్యక్షులుపాకాల మహిపల్ రెడ్డి,మండలనాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,ఎంపిటిసి లు,మార్కెట్ కమిటీచైర్మన్ డైరెక్టర్ లు,పార్టీ కుటుంబ సభ్యులు పాలోన్నారు.



## గోపరాజుపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24యాదాద్రి భువగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామం నుండి 30 మంది సీనియర్ బీ ఆర్ ఎస్ నాయకులు భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, గోపరజుపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ముస్లీం మైనార్టీల అభివృద్ధి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ,నవంబర్ :- 24 (వార్త మిర్రర్)ఋఋఋ- ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రాంచంద్రగూడెం, సీతారాంపురం, షాబూనగర్, తదితర ప్రాంతాల్లోని మసీద్ ప్రాంగణాల్లో ముస్లిమైనార్టీలను మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముస్లిం మత పెద్దలతో ముచ్చటించారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని మతాల ప్రజలు సామరస్యంతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధి కి పాటు పడుతున్నామన్నారు. షాదీ ముబారక్ పథకం ద్వారా ఆడబిడ్డలకు సాయం అందిస్తున్నామన్నారు. మైనారిబంధు పథకం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. మైనార్టీలకు విదేశీ విద్య కోసం చేయూత నివ్వడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనార్టీలను కంటికి రెప్పలా కాపాడు కుంటామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరు నగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి ,ఎన్ డి సీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఖాజామొయినొద్దీన్, మదార్ బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, కరీం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మగ్దూం పాష, మతపెద్దలు పాష, అహ్మద్ చావుష్, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ అక్రమ్, కౌన్సిలర్లు, మైనార్టి నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## నా హయాములోనే మిర్యాలగూడ అభివృద్ధి జరిగింది

### ప్రచారంలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ ,నవంబర్ :-24 (వార్త మిర్రర్ )ఋఋఋనిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంగా పనిచేస్తున్నానని అందరివాడిగా నన్ను గుర్తించి ఆదరించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు శుక్రవారం మిర్యాలగూడ లో పలు వాటిలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురొచ్చి హారతులు పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నానని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు . తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు టిఆర్ఎస్ అభ్యర్థి తాను అభివృద్ధి చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆరోపించారు . డబ్బు బలంతో గెలవాలని చూస్తున్న నాయకులను ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ధన బలం ముందు ప్రజాబలం గెలుస్తుందని చెప్పారు తన గెలుపును ఎవరు ఆపలేరని వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేసి అధిక మెజారితో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తానని ప్రభుత్వ మెడలు వంచి నియోజవర్గ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 1 టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు,మంగా రెడ్డి, పరశురాములు వరలక్ష్మి పాపారావు,వెంకటరమణారెడ్డి,పాషా,తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి జూలకంటి సతీమణి సుజాత ప్రచారం సిపిఐయం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సతీమణి జూలకంటి సుజాత శుక్రవారం ఇంటింటికి వెళ్లి రంగన్నను గెలిపించాలని విస్తృ ప్రచారం చేశారు. పట్టణంలోని 42, 43 వార్డులలో వందలాది మంది మహిళలతో కలిసి చేశారు. ప్రజల కోసం పనిచేసే మంచి నాయకున్ని ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని కోరారు.



## వధువు వరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడూరు నవంబర్ 24( వార్త మిర్రర్ న్యూస్)ఆత్మకూర్ మండల కేంద్రంలోన పిఎస్ గార్డెన్స్ లో చౌళ్ళరామారం గ్రామానికి చెందిన ఈదునూరి మల్లయ్య కుమారుడు ఈదునూరి విజయ్ సాయి%ఒ% విద్యా శ్రీ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అడ్డగూడూర్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి పి ఎస్ ఎస్ డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోట కృష్ణారెడ్డి బిఅర్ఎస్ ఉపాధ్యక్షులు తలపాక మహేష్ బిఆర్ఎస్ నాయకులు అవిరెండ్ల యాదయ్య ఖమ్మంపాటి యాదగిరి మల్లేష్ ఎలిమినేటి అంజనేయులు యస మధురెడ్డి ఖమ్మంపాటి రమేష్ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు మందుల మహేష్ కోడెల లింగమల్లు యాస సంజీవరెడ్డి ఈదునూరి నరసయ్య ఖమ్మంపాటి నవీన్ ఈదునూరి కర్ణాకర్లి తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ఎస్ తోనే ముస్లింల జీవితాలలో వెలుగులు

### బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్

నడిగూడెం, వార్త మిర్రర్, నవంబర్,24మండలం లోని వల్లాపురం మదర్సాలో జరిగిన ఇమామ్ మౌజన్, ఉవేమా ల సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... గడిచిన 60 సంవత్సరాల లో ఇమామ్ మౌజన్ లకు గత పాలకులు వారి సేవలను విస్మరించారాని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి కె సి అర్ ఇమామ్ మౌజన్ లకు 5000 జీత భత్యాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకున్నారన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా కోదాడ నియోజకవర్గంలో ఉన్న మదర్సాలకు, ఈద్గాలకు షాది ఖానాలకు ఖబరస్తాన్ లకు, పీర్ల చావడి లకు సి డి యఫ్ నిధుల నుండి స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కేటాయించి అభివృద్ధి పరిచరన్నారు. 30వ తారీకున జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ బొల్లం మల్లయ్య యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మౌలానా షేక్, యాకుబ్ సాబ్, సయ్యద్ హుస్సేన్,ఎస్ కే జాని బాబు,బుడే మల్లన్న యువసేన నాయకులు మురళీకృష్ణ, వీరబాబు,వీరేశం, మురళి తదితరులు




## సేవా ఫౌండేషన్

రామన్నపేట వార్తా మిర్రర్:రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన అక్కనెపల్లి రాములమ్మ గారు(58)16/11/2023 గురువారం రోజున. అనారోగ్యంతో మృతిచెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ చైర్మన్ కుక్కల దిలిప్ కుమార్ (తిల్లు)రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులుఅర్పించి.. తనయుడు అక్కేనపెల్లి రాము కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కే జీ ల బియ్యం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ కార్యక్రమంలో మేకల జయప్రకాశ్, పాల వేణు, కుక్కల గణేష్, పెరిక సాయి బాబా, వల్లపు సరేష్, లేదల్ల రాజు, గుమిడెల్లి సరేష్, మామిల్ల కళ్యాణ్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మరియు సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధికి ఓటు వేయండి
## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీలోని కలానగర్, పసుమాముల, కుంట్లూర్, రాజీవ్ గృహకల్ప లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండెం రామిరెడ్డితో కలిసి పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. అనంతరం మంచి రెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వికలాంగులకు పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందజేశామని తెలిపారు. నిరు పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుంతలమయమైన రోడ్డు పట్టించుకోని అధికారులు

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 24యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామం నుండి బొల్లెపల్లికి వెళ్లే దారిలో హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద గుంతల మయమైన రోడ్డుతో రహదారి వెంబడి ప్రయాణించే ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, పలుమార్లు స్థానిక సర్పంచికి ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ సర్పంచ్ ఆరోడ్డు వెంట ప్రయాణిస్తున్న వాహనదారులు ప్రమాదానికి గురై గుంతలో పడిన వ్యక్తులు గాయాలపాలై సంఘటనలు ఎన్నో ప్రమాదంలో కోమలోకి వెళ్లడం కూడా జరిగింది,ఎన్ని సార్లు సర్పంచ్ గాని అధికారులకు గాని తెలిపిన ఎవరు పట్టించుకోవడంలేదు అని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి ప్రమాదాల బారి నుండి ప్రయాణికులను కాపాడగలరు అని గ్రామ ప్రజలు వాహన దారులు కోరుతున్నారు.



## తుర్కయంజాల్ లో కాంగ్రెస్
## పార్టీ ప్రచారానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రామిరెడ్డి తెలిపారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి నిర్వహించే స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు నియోజకవర్గంలోని ప్రతి బూత్ కమిటీ నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, తాడిచెట్టు అశోక్ గౌడ్, మేకం అంజయ్య, కుంట గోపాల్ రెడ్డి, గుండా ధనరాజ్, గౌని రాము గౌడ్, గుండా నరసింహ, అనిల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రావు, వేముల శంకర్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.



## బుల్డోజర్ ప్రభుత్వానికి కేంద్రంలో
## మద్దతు తెలుపుతున్న బి ఆర్ఎస్ పార్టీని ఓడించాలని
## ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి
## బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ,నవంబర్ :- 24 (వార్త మిర్రర్ )ఝఝఝ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందని, ఈ ఎన్నికలలో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ముస్లిం మైనార్టీ పెద్దలను కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం చిన్న మసీదు ఈదుగా ప్రాంగణం ముందు ముస్లిం సోదరులను ఆప్యాయతగా పలకరిస్తూ తాను చేసే సామాజిక సేవలో భాగంగా, రంజాన్ తోఫా తో పాటు, పేద ఆడపిల్లల పెండ్లిలకు తన సహాయాన్ని అందిస్తున్నానని అన్నారు. తాను కేవలం ప్రజా సేవకే రాజకీయాల్లో ఉండి, గెలిచిన తర్వాత ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకు వచ్చిన సంపాదించుకోవడం నాకు తన లక్ష్యం కాదని, ప్రజాసేవే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జానీ. అబ్దుల్ గని, కౌన్సిలర్ పందిరి అనిత, గాయం ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్ లో బిజెపి సకలజనుల సంకల్ప సభ విజయవంతం
## జనసంద్రంగా మారిన రాయికల్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో సకలజనుల సంకల్ప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రాగానే 2.5 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో వివిధ కారణాల చేత 13 లక్షల రేషన్ కార్డులను తొలగించారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందని వరికి రూ.3100 మద్దతు ధరతో పాటు ఎరువుల సబ్సిడీని కొనసాగిస్తామన్నారు. ఫసల్ బీమా యోజన అమలు చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. పసుపు రైతులను ఆదుకోవడం కోసం పసుపు బోర్డు తో పాటు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ను ఏర్పాటు చేస్తామన్నారు.మన బీసీ ల ఆడబిడ్డ విద్యావంతురాలు డాక్టర్ అయినటువంటి భోగ శ్రావణి కి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. భోగ శ్రావణి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారని వారి ఆకాంక్షలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని ప్రకటిస్తూనే వరి ధాన్యంలో కోత విధించి రైతుల చెవిలో పూలు పెట్టిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ హామీ ఇచ్చి ఆ హామీ నెరవేర్చకుండా నిరుపేదల మోసం చేసిందన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తూ ఒకే వర్గానికి లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించి మెజార్టీ ప్రజల ఆకాంక్షలను గాలికి వదిలేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ కుల,మత, వర్గ బేధాలు లేకుండా సకల జనుల సౌభాగ్యం, అభివృద్ధి ధ్యేయంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు. మహిళకు రూ.2 లక్షలు అందజేస్తామన్నారు. పొదుపు సంఘాలకు ఒక శాతం వడ్డీతో రుణాలు అందజేస్తామని తెలిపారు. నిరుపేద మహిళలకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బలహీనవర్గాలకు చెందిన అడబిడ్డనైన తనను ఒక మారు ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని బోగ శ్రావని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,యువకులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## కూరేళ్ళ గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ
## గడపగడపకి కార్యక్రమంలో గోంగిడి సునీత మహేందర్ రెడ్డి
## కుమార్తె గొంగిడి అంజలీ పాల్గొనడం జరిగింది

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో సర్పంచ్ మాజీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొంగిడి సునీత-మహేందర్ రెడ్డి ల కుమార్తె గొంగిడి అంజలీ పాల్గొని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రామ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, టిఎస్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ,కార్యదర్శి గడ్డం అశోక్, ఉప్పల నరసింహ, భాష బోయిన పాండు, దొంతర పోయిన వెంకన్న, నిమ్మనుగోటి గణేష్, గడ్డం సురేష్, యశ్వంత్ ,కూరెళ్ళ మణికుమార్, మండల టిఆర్ఎస్వీ కార్యదర్శి, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళా సంఘ బంధాలు భారీ ఎత్తున ప్రచారం చేయడం జరిగింది.



## ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని
## బంగాళాఖాతంలో పడేద్దాం:కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి
## దొరల తెలంగాణకు,ప్రజల
## తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధం

నడిగూడెం,వార్త మిర్రర్,నవంబర్ 24,ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేసి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి అన్నారు.శుక్రవారం మండలం లోని వల్లాపురం, సిరిపురం, నారాయణ పురం, రామచంద్రపురం,కరివిరాల,వెంకటరామాపురం,కేశవపురం,గోపాలపురం, బృందవనపురం, నడిగూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూ వస్తుందని, తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ చెప్పే మాయమాటలు విని ప్రజలు ఆగం కావద్దని ఆమె సూచించారు. బీసీ కార్డు పేరు చెప్పుకొని కోదాడ ఎమ్మెల్యే గా గెలిచిన మల్లయ్య యాదవ్ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు.దళిత బందు, మూడేఎకరాల భూమి పేరు తో దళితులను, బీసీ బందు పేరు తో బీసీ లను ఈ ప్రభుత్వం మోసం చేసిందని,కనీసం పేద ప్రజలకు ఒక్క ఇండ్లు కూడా నిర్మించి ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ చెప్పిందే చేస్తది, చేసేదే చెప్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని వెల్లడించారు.మాయమాటలతో మభ్యపెట్టిన బిఆర్ఎస్ పాలకులకు ఈనెల 30 న ఎన్నికలు జరిగిన తర్వాత బిఆర్ఎస్ కు రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదన్నారు.దొరల తెలంగాణకు,ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు గెలవడం వల్ల ప్రజల సంపద ప్రజలకు పంచబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి, జడ్పీటీసీ కవిత నాగరాజు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,సర్పంచ్ లు లక్ష్మివీణబిక్షపతి నీలిమగాంధీ, నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ఎంపీటీసి జ్యోతిసతీష్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుదీర్,ఆయాగ్రామాల నాయకులు సురేందర్ రెడ్డి,వీరారెడ్డి,లింగారెడ్డి, అంజి,బాణాల నాగరాజు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో కాంగ్రెసు పార్టీ
## విజయ భేరి సభకు పల్లెపహడ్ గ్రామం నుంచి తరలి వెళ్ళిన
## సిపిఐ, కాంగ్రెసుల యువనాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విజయ బేరి సభకు తరలి వెళ్లిన సిపిఐ మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బత్తిని నరేష్ గౌడ్, దాసరి ఎలేందర్ ,కాలే మల్లేష్, ఇందూరి నరేష్, బత్తిని సంతోష్ గౌడ్, కొత్తపల్లి రమేష్, బత్తిని వెంకటేష్ గౌడ్, ఇందూరి గణేష్, పందుల ఉపేందర్ తదితరులు జై కాంగ్రెసు జై జై కాంగ్రెస్ జై బీర్ల ఐలన్న అంటు తరలివెళ్లారు.



## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు
## కోసం పలుగ్రామాల్లో పర్యటించిన కేహెచ్చ్ఆర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోనీ పలు గ్రామాల్లో కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి మ ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు పలు గ్రామాల్లో పర్యటించారు. అందులో భాగంగా కోరటికల్ గ్రామ శాఖతో సమావేశం నిర్వహించారు.

## ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో
## అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత
## మహేందర్ రెడ్డిని గెల్పిచాలని ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా తన హాయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారు. సంక్షేమ పథకాలతో, అభివృద్ధి పనులతో ప్రజలు ఇప్పటికే లబ్ధి పొందారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు మళ్లీ తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇతర అభివృద్ధి పనులను కూడా పూర్తి చేస్తానని గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి హామీ ఇస్తున్నారు. అలేరులో మహిళా ప్రాంగణం ,ఆత్మకూర్ (ఎం), గుండాలలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రం నిర్మించడం జరుగుతుంది.రాజాపేటలో వృత్తి విద్యా కళాశాల, యాదగిరిగుట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతారు.అన్ని డివిజన్లలో యువజన, మహిళా వృత్తి నైపుణ్యం సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు.తుర్కపల్లి మండలంలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయడం జరుగుతుంది. తుర్కపల్లి మండలం, ఆత్మకూర్(ఎం) మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు,బొమ్మలరామంలోని జూనియర్ కళాశాలను సీనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయబడుతుంది. ఆత్మకూర్(ఎం), మొటకొండూర్, రాజాపేటరోడ్‌లోని సెంట్రల్ రోడ్ మరియు మోటకొండూర్ వెంబడి వీధి దీపాలను ఏర్పాటు చేసే పని జరుగుతుంది.మల్లాపూర్, కొలనుపకలో మినీ ట్యాంక్ బండ్ నిర్మిస్తాం.అందరం కలసి అలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం, బిఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డికి ఓటు వేద్దాం.నవంబర్ 30న ఈవీఎం నెంబర్ 2, కారు గుర్తుపై ఓటు వేసి గొంగిడి సునీతామహేందర్ రెడ్డికి మన అమూల్యమైన, అతి విలువైన ఓట్లను వేసి, మళ్లీ ఎమ్మెల్యేగా అఖండ ఓట్ల మెజారిటీతో గెలిపించుకుందాం అని ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పత్రికాముఖంగా కారుతున్నామని తెలియజేసారు.





## రాయికల్ మండలంలో
## గడపగడపకు ప్రచారం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో రెండోసారి ఎమ్మెల్యే గా గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేసిన ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్‌వస్తాపూర్,చింతలూర్ గ్రామం, బషీర్ పల్లె తండాలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. అనంతరం కొత్తపేట గ్రామంలో లిఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ ఏఎంసి చైర్మన్ మారంపెల్లి రాణి సాయికుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గండ్ర రమాదేవి తో కలిసి ఇంటింటా గడపగడపకు ఎమ్మెల్యే డా సంజయన్న కు మద్దతుగా ప్రచారం చేశారు.వారి వెంట స్థానిక పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రాయికల్ మండలం దావనపల్లి గ్రామం లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న జడ్పిటిసి జాదవ్ అశ్విని.వారి వెంట సర్పంచ్ భూక్య యమున రవీందర్,గ్రామ శాఖ అద్యక్షుడు బాణావత్ మోహన్, నాయకులు రెబ్బాస్ మల్లయ్య మహిళా అధ్యక్షురాలు బుజ్జి, యువాధ్యక్షుడు రాజేష్ శేఖర్, కార్యకర్తలు ,మహిళలు పాల్గొన్నారు.



## మల్కాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపురం,పల్లెపహాడ్ గ్రామాలలో ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భారీ జనసందోహంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామనీ సోషల్ మీడియా కో కన్వీనర్ కూరెళ్ళ మచ్చగిరి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ఆత్మకూరు మండలం సోషల్ మీడియా కో కన్వీనర్ కూరెళ్ళ మత్స్యగిరి మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని సోషల్ మీడియాలో యాక్టివ్గా పనిచేసే మేడం గెలుపుకి సహాయపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, కూరెళ్ళ మణికుమార్ ,మండల టిఆర్ఎస్వీ కార్యదర్శి,పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్యను గెలిపించండి విజయశాంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారంలో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయశాంతి,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,కాంగ్రెస్ నాయకుడు కుసుమ కుమార్. ఈ సందర్భంగా బీర్ల గెలిపించాలని విజయశాంతి ఆలేరు నియోజకవర్గ ప్రజలను కోరింది.





## సింగరాయ జాతరగా మారిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం

### డప్పు చప్పులు మంగళారతులు కోలాటాలతో ఘన స్వాగతం

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 24 నవంబర్భీమదేవరపల్లి:శుక్రవారం కోహెడ మండలంలో హుస్నాబాద్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉడితల్లి సతీష్ కుమార్ ఎన్నికల ప్రచార నిర్వహించారు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచిన హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తనను మూడోసారి భార్య మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారం సందర్భంగా కూరెళ్ళ గ్రామంలో సతీష్ కుమార్ పర్యటించారు కూరెళ్ల గ్రామంలో మహిళలు ప్రజలందరూ డప్పు చప్పులతో కోలాడలతో మంగళహారతులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు కూరల గ్రామంలో ప్రజల నుంచి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు టిఆర్ఎస్ శ్రేణులకు అపూర్వ స్పందన వచ్చింది ఈ సందర్భంగా సర్పంచ్ గాజుల రమేష్ కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ మాట్లాడుతూ కూరెళ్ళ గ్రామంలో జరిగిన అభివృద్ధి చూడండి సతీష్ కుమార్ ను మరొకసారి ఆశీర్వదించండి అని కారు గుర్తుకు ఓటు వేసి కూరెళ్ళ గ్రామంకి గత ఐదు సంవత్సరాలలో 16 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని అన్నారు కోహెడ మండలంలో ప్రత్యేకంగా గుర్తించి నిధులు తీసుకొచ్చామని మరొకసారి ఎమ్మెల్యే సతీష్ కుమార్కు అవకాశం ఇవ్వాలని కోరారు అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ రంగంలో దేశం నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిందని 24 గంటల కరెంట్ రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్ మిషన్ కాక నాయకులు కేవలం మూడు గంటలు మాత్రమే కరెంటు ఇస్తామన్నారు కాంగ్రెస్ ఓటు వేసి ఆగం చేయవద్దన్న 2023 టిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజారాజకంగా ఉందని టిఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలో ఉంది రాగానే 400 రూపాయలకు సిలిండర్ ఇస్తామని ఆసరా పెన్షన్లు పెంచుతామని అన్నారు రైతుబంధు పెంచుతామన్నారు మేనిఫెస్టోలో ఉన్న అంశాలు అమలు చేసి తీరుతామని ఈ అభివృద్ధి కొనసాగించాలంటే మూడోసారి అధికారాన్ని బిఆర్ఎస్కు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి వైస్ చైర్మన్ తడకల రాజిరెడ్డి టాక్స్ చైర్మన్ పేర్ల దేవేందర్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారావు జ్యోతి శ్రీకాంత్ బండారు బాలరాజు మండల అధ్యక్షుడు జాగిరి యాదగిరి ఉపసర్పంచ్ లొడియా నాయక్ ధర్మయ్య వార్డు సభ్యులు మార్గం తిరుపతి రేణుక కొమురయ్య కోననేని మంజుల రాజు బండారి స్రవంతి రమేష్ సంపంగి కార్యకర్తలు పాల్గొన్నారు



## గొంగిడి మహేందర్ రెడ్డి గెలుపు కోసం పిల్లిగుండ్ల తండాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కల్లూరి రామ చంద్రారెడ్డి

### కారు గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని సాదిద్దాం కల్లూరి"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు బొమ్మలరామారం మండలం పిల్లగుండ్ల తండా గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెల్పిచాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోజురోజుకు మంచిరెడ్డికి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ

వార్తమిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 24 :అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ లోని కలానగర్, పసుమాముల , కుంట్లూరు, రాజీవ్ గృహకల్పలో, రోడ్ షో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ , రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అధికార%శీ% లో కి వచ్చిన తర్వాత 1200 రూపాయల సిలిండర్ మార్చి నెలలో 400 రూపాయలకు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వికలాంగులకు 6000 రూపాయలు అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు మున్సిపాలిటీ లో అభివృద్ధి చేశాం అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండెం రామ్ రెడ్డి, వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించండి

### పది సంవత్సరాల్లో బూటకపు వాగ్దానాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ :తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా టిపిజేఏసీ కన్వినర్ శ్రీ దర్శనం నర్సింహ్మా మాట్లాడుతు భూటకపు వాగ్దానాలతో మాయమాటలతో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను పూర్తిగా విద్యంసానికి గురిచేసినారు, అయిదు లక్షల కోట్లు అప్పుచేసి ఆడంబరాలు విలాసవంతమైన జీవితం గడుపుతు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆకాంక్షలను గాలికి వదిలేసి కెసిఆర్ ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలను సంపాదించుఅన్నాడు, ధరణి పేరుతో దాదాపు ఇరవై లక్షల ఎకరాల భూమిని దళిత ఆదివాసి పేదరైతులనుండి కొల్లగొట్టినాడు ఉద్యోగ కల్పన చేయకుండా నిరుద్యోగులను మోసం చేసినాడు, ఎన్నికలముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానని కూడా అమలు చేయకుండా కెసిఆర్ తన గారడి మాటలతో కాలయాపన చేసి అన్ని వర్గాల ప్రజలను మోసగించినఈ నేపద్యంలో ప్రొఫెసర్ హరగోపాల్ లాయర్లు, డాక్టర్లు ఉద్యోగ ఉపాద్యాయ, విదార్థి కార్మిక కర్షక ప్రజాసంగాలతో గత ఐదు నెలల క్రితం పాడించే తెలంగాణ. పిపుల్ జాయింట్ యాక్షన్ కమిటి టి జెఏసి మరోక సారి తెలంగాణ ప్రజలను మోసం చేయుదునికి సీట్లకోసం వస్తున్న బిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని అని ప్రజలకు పిలుపునిస్తుంది. అందులో బాగంగానే దేవకాండ పెట్టు ప్రజలకిస్తున్న పిలుపు ప్రజా వ్యతిరేక పిలుపు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిఆర్ఎస్ పార్టీని అట్లాగే అంతర్గత ఒప్పందం లో బాగంగా కుటుంబ పాలన అవినీతిపై ఎలాంటి చర్యలు తసుకోని బిజెపి ని ఈ ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిపిఏజేఏసీ ఉమ్మ డి జిల్లా బాస్కర్ రెడ్డి న్యాయవాది మాతంగి సురేష్ కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు..



## బొమ్మలరామారం మండలంలో ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రోడ్ షో కార్యక్రమానికి భారీ జనసమీకరణ కోసం ముఖ్య నాయకులతో

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బేటీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ముఖ్య నాయకులతో శుక్రవారం రోజు సమావేశం నిర్వహించారు.బూత్ మీటింగ్ ఏర్పాటు, ఎన్నికల ప్రణాళికకు ప్లానింగ్ శనివారం రోజు ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చీకటిమామిడి గ్రామ చౌరస్తాలో జరుగబోయే రోడ్డు షో కార్యక్రమానికి జనసమీకరణ పై మాట్లాడిన భిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## హస్తంపార్టీ గెలుపుతోనే ప్రజలకు అభయ హస్తం

### తెలంగాణలో ఉద్యమకారులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసింది

### కాంగ్రెస్ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 24 అసెంబ్లీ ఎన్నికల ప్రచార నేపథ్యంలో శుక్రవారం నాడు ముకునూరు గ్రామంలో ఉద్యమకారులు ఇటీకాల హైమావతి తో సహా 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో పేద మహిళలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని రేషన్ కార్డులు ఇవ్వని పేద దళితులకు రైతు దళిత బంధువు ఇవ్వని.బిఆర్ఎస్ పార్టీని చిత్త చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పట్నం ప్రజలంతా మల్ రెడ్డి రంగారెడ్డి గారి గెలుపు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపడం ఎవరి తరం కాదని మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 6 గ్యారంటీల పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు . తెలంగాణ కోసం పనిచేసిన ఉద్యమకారులను కూడా ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల దాసు ,గుత్తా రాజశేఖర్ రెడ్డి, కరుణాకర్ , లక్ష్మారెడ్డి, ప్రదీప్ గౌడ్ , సిపిఐ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకీ బిగ్ షాక్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 24 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కాంగ్రెసు పార్టీ విజయ భేరి సభకు ముఖ్య అతిథిగా పాల్గొంటున్న టిపిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్ మరియు మదర్ డైరీ డైరెక్టర్ కళ్ళేపల్లి శ్రీశైలంలు కాంగ్రెసు పార్టీ కండువా కప్పంకోనున్నారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. వీరితోపాటు వీరి అనుచరగణం కాంగ్రెసు పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.



## అబ్దుల్లాపూర్మెట్ మండలంలో గ్రామ గ్రామాన బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ప్రచారం

వార్త మిర్రర్ అబ్దుల్లాపూర్మెట్ ,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 24అబ్దుల్లాపూర్ మెట్టు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని జిన్నారం కాలనీ, అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపూర్, కొత్త గూడ క్రాస్ రోడ్, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, అనాజ్ పూర్, ధర్మన్నగూడ, గండి చెరువు, లష్కర్ గూడ, ఇనాంగూడ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి నినాదంతో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య మాట్లాడుతూ నకిలీ సర్వేలు, తప్పుడు ప్రచారాలలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటీ పడుతున్నాయని, అబద్దాలతో, సామాజిక మాధ్యమాల్లో పెయిడ్ ప్రమోషన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాలకు, అలవికాని పథకాల ప్రలోభాలకు ప్రజలు గురికావొద్దని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నోముల దయానంద్ గౌడ్ సౌమ్యుడు, గుణవంతుడు, దాయాగుణం కలిగిన నేత అని, ఇటువంటి నేతను గెలిపించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. అనంతరం దయానంద్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా బిజెపి పుంజుకుందని, ప్రతి గ్రామంలో బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను, క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రతిరోజు పూర్తి స్థాయిలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉన్నామని, వారందరి ఆశీర్వాదం తనకు ఉందని అన్నారు. కాంగ్రెస్ బీఆరెస్ ల దనప్రవాహం బిజెపి గెలుపును ఆపలేదని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అబ్దుల్లాపూర్ మెట్టు మండలాధ్యక్షులు బండిగారి విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దీనావస్థలో ఉంటే, బీఆరెస్ పాలనలో ఇబ్రహీంపట్నం కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవ్వరూ ఊహించని రీతిలో దయానంద్ గౌడ్ విజయం సాధిస్తుందన్నారు. మనమంతా బిజెపికి ఓటువేసి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, జంగమయ్య గౌడ్, పాపయ్య గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, బొడిగె గోవర్ధన్, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, నిట్టు శ్రీశైలం, యాదగిరి, మండల అధ్యక్షురాలు సురేఖ, మీనాక్షి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, యువమోర్చా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ పాల్గొన్నారు.



## చింతపల్లి మండలంలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం

చింతపల్లి వార్తమిర్రర్, నవంబర్ 24భారతీయ జనతా పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చింతపల్లి మండలంలో గడప గడపకు బిజెపి కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేతవత్ లాలునాయక్ గెలుపకై చింతపల్లి మండలం బత్రాజు గూడెంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన కుర్మపల్లి ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత మండల ఉపాధ్యక్షుడు గౌడుగు శ్రీనివాస్,భాజపా కార్యకర్తలు బిజెపి రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోను గడపగడపకు



## తాటి కోల్ గ్రామ సర్పంచ్ రెక్కీ నిర్వహించిన అగంతకులు

### కుక్కను విచక్షణారహితంగా
### బండరాయితో మోది చంపిన గుర్తులను వ్యక్తులు
### హత్య బెదిరింపు రాజకీయాలు
### మానుకోవాలిగ్రామ ప్రజలే నా బలం నా బలహీనత
### తాటికోల్ గ్రామాలు సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ ::బెదిరింపులతో హత్యలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని తాటికోల్ గ్రామ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ అన్నారు. తాటికోల్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి తాటి కోల్ గ్రామ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ ఇంటి వద్ద ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు రెక్కి నిర్వహించారని స్థానికుల సమాచారం, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిర్ధారణ అయింది.రెక్కి నిర్వహించిన వ్యక్తులకు అడ్డుగా వచ్చిన కుక్కపై విచక్షణారహితంగా బండరాయితో మోది చంపేశారు. ఈ విషయంపై తాటి కోల్ గ్రామ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిరోజు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఉన్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం, సాయంత్రం రెండు దఫాలుగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఉన్నామని ఆ సమయంలో కొంత ఆలస్యమైనా కార్యకర్తలు నాయకులు వారి వారి స్వగృహాలకు వెళ్తున్నారు. గురువారం రాత్రి 12:30 సమయంలో కాలనీలోని కుక్కలు విపరీతంగా అరుస్తుండడంతో అది గమనించిన పక్కింటి అతను ముగ్గురు వ్యక్తులు సర్పంచ్ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నారని వారు తెలియపరచిన విషయాన్ని ఆమె తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామ సర్పంచ్ వెనుక భాగంలో ఉన్న పాఠశాలలో సిసిటివి ఆధారంగా సేకరించగా అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్న దృశ్యాలను సిసిటీవీలో గుర్తించారు. వారికి అడ్డుగా వచ్చిన కుక్కను భారీ బండరాయితో కొట్టి చంపారని ఆమె వివరించారు ఈ సంఘటనపై ఆమె స్పందిస్తూ గ్రామంలో హత్య రాజకీయాలతో బెదిరింపు రాజకీయాలతో రాజకీయాలు చేయవద్దని మహిళా సర్పంచ్ ఇంటిపై రెక్కి నిర్వహించి బెదిరింపులకు గురి చేస్తున్న వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె అన్నారు. మహిళా సర్పంచ్ ను ఎదుర్కోలేక పరోక్షంగా దాడులు చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. గ్రామ ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవద్దని ఆమె తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని ఇలాంటి బెదిరింపులు గ్రామస్తులను ప్రాలోభపెట్టే మాటలు మానుకోవాలని ఆమె తెలియజేశారు. గ్రామ సర్పంచ్ గా తన వంతు బాధ్యతగా గ్రామ ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి బెదిరింపులు రెక్కిలకు తాను బెదిరేది లేదని అవసరమైతే గ్రామస్తుల కోసం ప్రాణ త్యాగానికైనా వెనకాడేది లేదు అని ఆమె తెలియజేశారు. మహిళా సర్పంచును ఎదుర్కోలేక ఇలాంటి రాజకీయ కుయుక్తులతో బెదిరింపు రాజకీయాలు చేసే వారికి ఎప్పటికైనా రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి నిజమైన దుర్మార్గమైన పనులకు పాల్పడవద్దని ఆమె మండిపడ్డారు.గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని గ్రామస్తులకు ఎటువంటి బెదిరింపు చర్యలకు పాల్పడవద్దని ఆమె అన్నారు.ఈ సంఘటనపై దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పోలీసు వారు ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ఆ వ్యక్తులను పట్టుకుంటామని పోలీసు వారు తెలియజేశారని ఆమె తెలిపారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన జిల్లా క్రీడాకారులు

మందమర్రి, నవంబర్ 24,వార్త మిర్రర్:-రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్ 15 రాష్ట్రస్థాయి చదరంగం టోర్నమెంట్ నకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు తరలి వెళ్లారు. క్రీడాకారులకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ డెవలప్మెంట్ చైర్మన్ ఈగ కనకయ్య శుక్రవారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి, విజయం సాధించి, జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలు తరలిన వారిలో టి నాని రాశ్విత్, జి గోపి, షహార్స్, రుద్ర ధృవన్, ఇ ఏశ్వంత్ లు కలరు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ చీఫ్ అర్బిటర్ అంబాల కల్పన, క్రీడాకారుల తల్లిదండ్రులు జగన్ రవీందర్ స్వామి గోదారి రాజయ్య శ్రీనివాస్ తదితరులు కలరు.

## ఈఎండి లు తగ్గించి, టెండర్లను ప్రారంభించాలి

### ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్





మందమర్రి, నవంబర్ 24,వార్త మిర్రర్:-సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలకు టెండర్ పద్ధతిన పనులకు తీసుకోవడానికి కాంట్రాక్టర్లకు ఈఎండి పేరుతో వసూలు చేసే డబ్బులను భారీ మొత్తంలో సింగరేణి యాజమాన్యం పెంచిందని,యాజమాన్యం వెంటనే ఈఎండి తగ్గించి,టెండర్లను ప్రారంభించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటీయరాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. యాజమాన్యం భారీగా ఈఎండి పెంచడంతో సింగరేణి వ్యాప్తంగా సివిల్ టెండర్ లన్ని నిలిచిపోయాయని,దీంతో కాంట్రాక్టర్లు, అటు పనులు లేక కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. టెండర్ పొందిన కాంట్రాక్టర్ ఈఎండి పేరుతో క్లాస్-1కు 2లక్షలు చెల్లిస్తుండగా నేడు దానిని ఒక్కసారిగా 10 లక్షల పెంచారని, క్లాస్-2 కు 1,50,000 నుండి 5 లక్షలకు,క్లాస్-3కి ఒక లక్ష నుండి 3లక్షలకు,అదేవిధంగా క్లాస్-4కు 25000 నుండి 1,50,000 వరకు అమాంతంగా ఈఎండి పెంచడంతో కాంట్రాక్టర్లు ఏమి చేయాలో తెలియని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ఈఎండి ల పేరుతో 10 లక్షలు చెల్లిస్తే అట్టి టెండర్లో వచ్చే లాభం కంటే ఆ పది లక్షలకు కట్టే వడ్డీ ఎక్కువ అవుతుందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆన్ లైన్ టెండర్లతో చిన్న చిన్న కాంట్రాక్టర్లు కోలుకొని విధంగా దెబ్బ తిన్నారని,నేడు ఈఎండి లను పెంచి, మరోసారి వారిని కోలుకో లేకుండా యాజమాన్యం చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు.ఇట్టి యాజమాన్య కాంట్రాక్టర్ల వ్యవహారంతో టెండర్లు నిలిచిపోవడంతో కాంట్రాక్టు కార్మికులు ఉపాధి కోల్పోయి, ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. మందమర్రి, శ్రీరాంపూర్ డివిజన్లో ఇప్పటికీ 15 రోజుల నుండి సివిల్ టెండర్లు నిలిచిపోవడం జరిగిందని,దాంతో కార్మికులు లేక ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోవడంతో ప్రత్యామ్నాయంగా వేరే సెక్షన్ల నుండి కార్మికులను తీసుకువచ్చి పనులు చెయ్యించడం జరుగుతుందని వివరించారు.దీంతో ఆ కార్మికుల మీద అదనపు పని భారం పడి, ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించి, భారీగా పెంచిన ఈఎండీలను తగ్గించి, ఇటు కాంట్రాక్టర్లకు, అటు ఉపాధి ఆగకుండా, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.



## మునుగోడు లో కూసుకుంట్ల గెలుపు ఖాయం

### మున్సిపల్ యూత్ అధ్యక్షుడు,,తూర్పునూరి నరసింహ గౌడ్

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 24 మునుగోడు లో టిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని కూసుకుంట్ల అధిక మెజార్టీతో గెలవబోతున్నారని మున్సిపల్ యూత్ అధ్యక్షుడు తూర్పునూరి నరసింహగౌడ్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 41వ బూత్ అధ్యక్షుని ఆధ్వర్యంలో సుల్తాన్ రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే నమ్మిన వారిని నట్టేట్ల ముంచి వ్యాపారాల కోసం పార్టీ మారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బి ఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుల్తాన్ రాజు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చేవగోని వెంకటేష్ గౌడ్, చెవగోని మహేష్ గౌడ్, తూర్పునూరి సాయి, సాయి, తదితరులు పాల్గొన్నారు..

## మునుగోడు లో కూసుకుంట్ల గెలుపు ఖాయం

### యూత్ కమిటీ సభ్యులు,,చేవగోని మహేష్ గౌడ్



వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ నవంబర్ 24మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని మెజార్టీ ఇవ్వడమే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణులు కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ యూత్ కమిటీ సభ్యులు చేవగోని మహేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని రాంనగర్ కాలనీలో బూతు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శాసన సభ్యులుగా ఉన్న తరుణంలోనే చౌటుప్పల్ అభివృద్ధి జరిగిందని చౌటుప్పల ఊర చెరువు మొదలు నాగులకుంట కు వరకు మరమ్మత్తులు జరిగాయన్నారు. ఇప్పటివరకు చౌటుప్పల్ మండల కేంద్రంలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ వేసిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి దక్కిందన్నారు. పురపాలక పరిధిలో ప్రతి వార్డులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి చీకటి ప్రాంతాల్లో వెలుగు నింపిన మహానేత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక పరిధిలోని అన్ని వార్డులలో బి ఆర్ ఎస్ పార్టీ లీడింగ్ ఇస్తుందని ఆశా భాగంవ్యక్తం చేశారు. బిఆర్ఎస్ గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యకర్తలు సైనికులుగా పిలుపునిచ్చారు...



చింతపల్లి వార్తమిర్రర్ నవంబర్ 24చింతపల్లి మండలం కేంద్రం లోని హెచ్ పి పెట్రోల్ వద్ద శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన భావార్చి హెూటల్ ను చింతపల్లి గ్రామ సర్పంచ్ ముచర్ల యాదగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ సదానందం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఉప సర్పంచ్ సలీం, కాసారపు శ్రీను, సిద్ధిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్

నేరేడు గోమ్ము నవంబర్ 24 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా పోలేపల్లి మానవత్ తండా తిమ్మాపురం బండమీది తండా చర్ల తండా జోడుబాయ్ తండా నేరెడు గుమ్మ కేతేపల్లి గుర్రపు తండా పలుకు తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ ప్రచారం అంగరంగ వైభవంగా సాగింది శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో పూల వర్షంతో దద్దరిల్లిన దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ ఘన స్వాగతం పలికిన ప్రజలు అనంతరం బాలు నాయక్ మాట్లాడుతూ మీ ప్రాంతానికి సాగు తగునీరు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని తెలిపారు దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా విగ్రహాలని తెలిపారు.మొదటిసారి నాగార్జునసాగర్ లో సర్వం కోల్పోయిన రైతులు ధరణి తీసుకొచ్చి మా రైతన్న మోసం చేసిన ప్రభుత్వాన్ని గద్య దించడమే మీ లక్ష్యమని ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మీ ప్రాంతంలో భూములు రికార్డులు లేకుండా ధరిణిలో వ్యక్తిగయ్యకుండా పక్కన పెట్టిన ప్రభుత్వాన్ని సరైన గుణపాఠం చెప్పాలని తెలిపారు.దేవరకొండ ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తే 100 రోజుల్లోనే మీ సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు.ఆరు గ్యారెంటీ స్కీములు తెలంగాణ తల్లి సోనియా గాంధీ మన యువ నేత రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన స్కీములు ప్రతి గ్రామంలో ప్రతి గూడెంలో అందించడమే నా లక్ష్యం ఆయన తెలిపారు మీ ప్రాంతంలో గవ్వలసరి అనే ప్రాంతాన్ని తీసుకువచ్చింది నేనే అని ఆయన తెలిపారు.మీ ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ లో హయాంలోనే పనులు జరిగాయని, చీకట్లో ఉండే గ్రామాలకు సబ్ స్టేషన్ తెచ్చిన వ్యక్తి బాలునాయక్ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో తప్ప తొమ్మిదినర సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే రవీందర్ కుమార్ ని సరియైన గుణపాఠం చెప్పాలని వారు తెలిపారు.వివిధ గ్రామాలలో పూల వర్షంతో ఘన స్వాగతం పలికిన నా కార్యకర్తలకు రుణపడి ఉంటానని మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుపై వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే విజయకేతనం ఎగురవేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ జాలే నరసింహారెడ్డి రాష్ట్ర నాయకుడు జాలే తిలక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్య దేవేందర్ చందంపేట స్థానిక ఎంపీపీ పార్వతి చందు నాయక్ జెడ్పిటిసి బుజ్జి లచ్చి రామ్ నాయక్ దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య రైతు సమన్య అధ్యక్షులు శ్రీరామదాసు కృష్ణయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్ల నర్సింహారెడ్డి ఎంపీటీసీ బిక్కు నాయక్ కాంగ్రెస్ సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ భోజ్యా నాయక్ రాము నాయక్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య సక్రి బధ్యానాయక్ కొప్పుల సురేందర్ రెడ్డి సర్పంచులు రవీందర్ హనుమాన్ నాయక్ గిరి యాదయ్య రూపుల మకట్లాల్ బిక్కయనాయక్ గణేష్ నాయక్ సునీల్ మంజునాథ్ మంజుల మోతిలాల్ శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి బస్వా రెడ్డి వెంకటయ్య కిషన్ ఎండి సాదిక్ మల్లయ్య పాపా నాయక్ పుల్లయ్య సీనయ్య శ్రీను వెంకటయ్య రాములు ఆంజనేయులు భీమా నాయక్ మాజీ సర్పంచ్ రామావత్ విజయ్ పంతులాల్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు..



## సైదాపురం విజయబేరి సభ లో రేవంత్ రెడ్డి కామెంట్స్

### మీ ఉత్సాహం చూస్తోంటే
### ఆలేరులో బీర్ల ఐలయ్య గెలుపు ఖాయం
### తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ ను
### గెలిపించడం బీఆరెస్ ను తరిమి కొట్టడం ఖాయం

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 24:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కాంగ్రెసు పార్టీ విజయ భేరి సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి. సమక్షంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్ మరియు మదర్ డైరీ డైరెక్టర్ కళ్ళేపల్లి శ్రీశైలంల కు మోత్కుపల్లి నరసింహులు కాంగ్రెసు పార్టీ కండువా కప్పి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు వీరి అనుచరగణం కాంగ్రెసు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మీ ఉత్సాహం చూస్తోంటే ఆలేరులో బీర్ల ఐలయ్య గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. రూ.2లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7300 కోట్లకు కేసీఆర్ అమ్ముకుండు. ప్రశ్నా పత్రాలను లీక్ చేసి 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చేలాగాటమాడిండు. ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబంపై నిరాధార ఆరోపణలు చేసిండు. నిరుద్యోగుల గురించి ఏ ఒక్కరోజైనా కేసీఆర్ ఆలోచన చేశారా? అమరుల కుటుంబాలకు ఏనాడైనా పిలిచి బుక్కెడు బువ్వ పెట్టిండా. పదేళ్లు ఓపిక పట్టాం, ఇక సహించేది లేదు. మీరు అనుకుంటే ఢిల్లీలో మోదీని, గల్లీలో ఈ కేడీని బండకేసి కొట్టగలరు. కేసీఆర్ మనోడు కాదు... పగోడు.. ఈ పగవాడిని పొలిమేరలు దాటే వరకు తరిమికొట్టాలి. కేసీఆర్ దొంగనోటు లాంటివాడు.. జేబులో పెట్టుకుంటే జైలుకే కేసీఆర్ కు మాట ఇస్తున్నా. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తా.. రిటైర్ అధికారి ఇంట్లో కేసీఆర్ వెయ్యి కోట్లు దాచిండు.. కాంగ్రెస్ పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు...ఓటుకు పదివేలు పంచి కేసీఆర్ గెలవాలని చూస్తుండు..కేసీఆర్ ఇచ్చే పదివేలలో ఒక్క రూపాయి తగ్గినా మీ ఎమ్మెల్యే మింగినట్టే.. వాళ్లు ఇచ్చినదంతా తీసుకోండి...కాంగ్రెస్ ను గెలిపించండి..ఇక్కడి ఎమ్మెల్యే కుటుంబం పేదల భూములు గుంజుకుని...ఆక్రమణలకు పాల్పడింది. ఆ లక్ష్మీ నరసింహ స్వామిని కూడా ఎమ్మెల్యే మోసం చేసింది. ఆలేరులో బీఆర్ఎస్ ను ఓడించాలి.. లక్ష్మీ నరసింహస్వామి మొక్కు చెల్లించాలి 50వేల మెజారిటీతో ఆలేరులో కాంగ్రెస్ ను గెలిపించాలి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత మాది. ప్రతీ నెలా మహిళలకు రూ.2500 అందిస్తాం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం, కేసీఆర్ ఉంటే పెన్షన్ 2వేలే.. కేసీఆర్ ను లేకపోతే పెన్షన్ రూ.4వేలు. ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు అందిస్తాం. రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తాం. పెళ్లి చేసుకునే పేదింటి ఆడబిడ్డలకు రూ. 1లక్ష తో పాటు తులం బంగారం అందిస్తాం. అని ఈ సందర్భంగా ప్రసంగించారు. ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ కట్టేగొమ్ముల విద్యాసాగర్ రెడ్డి కాంగ్రెస్ విజయభేరి సభ లో మాట్లాడుతు ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు 50,000 మెజారిటీతో పక్క అని, టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.



## అకాల వర్షం ....మరో నాలుగు రోజులు వర్షాలు

### జిల్లాలో పలుచోట్ల భారీ వర్షాలు
### కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలములోని రేగులపల్లి గ్రామంలో అకాల వర్షం వల్ల వడ్ల సెంటర్లలో ఉన్న వడ్లు తడిసి ముద్దయ్యాయి, వెంటనే అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ బెజ్జంకి మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.అనేక కష్టాలు పడి పంటలు పండించిన రైతాంగాన్ని వర్షాలు నిండా ముంచాయి వడ్ల సెంటర్లలో సరైన వసతులు లేక వడ్లు తడిసినాయి ఇప్పటికైనా రైతులను ప్రభుత్వ అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తిప్పారపు శ్రీనివాస్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



## తాజ్పూర్ గ్రామంలో పైళ్ళ

### శేఖర్ రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా తాజ్పూర్ గ్రామానికి రావడంతో తాజ్పూర్ గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పైళ్ల శేఖర్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామానికి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి వీధిలో సిసి రోడ్లు నిర్మాణం బీసీ బందు దళిత బంధు బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేసే సమయంలో పోచంపల్లి పట్టుచీరలు కూడా సొంత నిధులతో అందజేశారు మా నాయకుడు అని తెలిపారు బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిరుపేదలకు ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు ఈ ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డికి తాజ్పూర్ గ్రామంలో 90 శాతం ఓట్లు కారు గుర్తుకే పడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు జనగాం పాండు భువనగిరి మండల ప్రజా ప్రతినిధులు తాజ్పూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ బొమ్మరపు సురేష్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష ప్రజలు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు

# పూటకో పార్టీ మారే కోమటిరెడ్డికి బుద్ధి చెప్పండి

**సంచుల మూటలతో ఓట్లు కొనవచ్చునని భావిస్తున్న రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ఆత్మగౌరవం రుచి చూపించండి**

**2018లో ఎమ్మెల్యేగా గెలిచి నాలుగేళ్ల పాటు నియోజకవర్గాన్ని పట్టించుకోని కోమటిరెడ్డి**

**ఉప ఎన్నికల్లో మీరు ఆశీర్వదించి గెలిపిస్తే... నేను నిధుల వరద పారించాను**

**ఒక్క ఏడాది కాలంలోనే 600 కోట్ల రూపాయలతో నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టాను**

**అధికారం కోసం కాదు...**
**ఈ ప్రాంత అభివృద్ధి కోసమే మరొక అవకాశం ఇవ్వండి**

**ఈ ప్రాంత బిడ్డగా మునుగోడు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాను**

**స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**









**( వార్త మిర్రర్ - నాంపల్లి)**

పూటకో పార్టీ మారి డబ్బు అహంకారంతో రాజకీయాలు చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నాంపల్లి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం నాడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా అన్ని గ్రామాల ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు . ముఖ్యంగా ఆడపడుచులు బతుకమ్మలు బోనాలు కోలాటాలతో కనుల విందు చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో

**మళ్లీ మన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక**

। మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెల 3000 రూపాయలు గౌరవ భృతి....

। ఆసరా పెన్షన్లు 5016కు... । దివ్యాంగుల పెన్షన్లు 6016 కు... । గ్యాస్ సిలిండర్లు 400 పంపిణీ.... । తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ.. । ఐదు లక్షల కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా । పేదలకు ఉచిత రెసిడెన్షియల్ పాఠశాలలు... । ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే వారికి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం.... । ఉద్యోగ కల్పనలు.... । రైతుబంధు 16 వేల రూపాయలకు పెంచుతామని వెల్లడించారు.

**ప్రతి గ్రామంలోని వాడవాడనా సిసి రోడ్లు నిర్మించాము...**

ఉప ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత గత ఏడాది కాలంగా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు వివరించారు.... గ్రామంలో ప్రతి వాడవాడన సిసి రోడ్లు నిర్మించానని, ప్రతి ఒక్క కాలనీలో రోడ్లు ఏర్పాటు చేశామని నాంపల్లి మండలానికి అత్యంత నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని అన్ని గ్రామాలలో అండర్ డ్రైనేజీలు ఏర్పాటు చేశామని కమ్యూనిటీ హాల్లో నిర్మించామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.... ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నామని ప్రతి ఒక్కరికి నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. కేవలం ఒకే సంవత్సర కాలంలో నియోజకవర్గానికి సుమారు 600 కోట్లు అభివృద్ధి పనులు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేశానని ఈ సందర్భంగా పేర్కొన్నారు....

**ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డి**

2018 లో గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఏనాడు ప్రజలకు కనబడకుండా ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చివరకు కాంగ్రెస్ కార్యకర్తలను సైతం విస్మరించి నాలుగు సంవత్సరాలు నియోజకవర్గంలోకి రాకుండా మునుగోడు అభివృద్ధి ఊసే లేకుండా తాను కాంట్రాక్టులు చేసుకుంటూ 18 వేల కోట్లకు బిజెపికి అమ్ముడుపోయి అవసరం లేని ఉప ఎన్నిక తీసుకొస్తే ప్రజలు రాజగోపాల్ రెడ్డికి బుద్ధి చెప్పారని పేర్కొన్నారు....

అనంతరం ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించినందుకు తాను నిధుల వరద పారించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని చెప్పారు. ప్రతి ఒక్కరి ఫోన్ కు స్పందిస్తున్నానని తెలిపారు...

ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతం పట్ల తనకు అత్యంత ప్రేమ ఉంటదని ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని నియోజకవర్గ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పాటుపడతానని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వివరించారు....

డబ్బు మదంతోని కాంట్రాక్టులతోని ప్రజలను అంగడి సరుకులాగా కొనవచ్చు అని చెప్పి ఈరోజు రాజగోపాల్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరి కాంట్రాక్టులకు అమ్ముడుపోయి మళ్ళీ మారువేషంలో మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు తెలిపారు....

ప్రజలారా ఒకసారి ఆలోచన చేయండి ఎప్పుడు ఏ పార్టీలో ఉండి ఎప్పుడు ఏం మాట్లాడుతాడో తెలియని రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి మళ్లీ మోసపోవద్దు అని ఆయన పేర్కొన్నారు....

మనం ఓటు వేసినప్పుడు ఎన్నికల్లో మునుగోడు ప్రజలు గెలవాలని మునుగోడు ప్రజలు కేసీఆర్ గారిని బలపరిచినప్పుడు సంక్షేమ రూపంలో గెలుస్తారని కావున మునుగోడు ప్రజలు నవంబర్ 30 తారీఖు నాడు జరిగే ఎన్నికల్లో ఈవీఎంలో మొదటి నెంబర్ మీద ఓటు వేసి తనను మొదటి వాడిగా నిలబెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం తనకు ఇవ్వమని చెప్పి ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తుంగతుర్తిలో గాదరి హాట్రిక్ ఖాయమే

**ఈసారి 50 వేలం మెజారిటీతో విజయం... జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు ఛాన్స్**

**నియోజకవర్గ అభివృద్ధి కోసం 18 గంటలు పనిచేసిన గాదరి కిషోర్**

**గతంలో తుంగతుర్తి ఎట్లుండే... ఇప్పుడు ఎట్లుంది?**

**గతంలో నిత్యం ఘర్షణలే... ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రశాంతతే**

**తుంగతుర్తి ప్రజలకు గాదరి కిషోర్ నాయకత్వమే అండ**







**( వార్త మిర్రర్ యాదాద్రి ప్రతినిధి)**

తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడవసారి సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా గాదరి కిషోర్ విజయం సాధించారు. గతంలో స్వల్ప మెజారిటీతో విజయం సాధించిన ఆయన, ఇప్పుడు మూడోసారి 50 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని చెబుతున్నారు. తుంగతుర్తి నుంచి హ్యాట్రిక్ విజయం సాధించి, మూడవసారి ఏర్పడనున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రి పదవి బాధ్యతలను చేపట్టాలని భావిస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ చేసిన అభివృద్ధి పనులే ఆయన్ని గెలిపిస్తాయని అంటున్నారు. నియోజక అభివృద్ధి కోసం నిత్యం 18 గంటల పాటు కష్టపడిన కిషోర్ కృషి కారణంగా తుంగతుర్తి నియోజకవర్గంలో నలవైపులా అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గాదరి కిషోర్ నాయకత్వమే తుంగతుర్తి ప్రజలకు అండ అని మరోసారి కిషోర్ ను ఆశీర్వదించి తుంగతుర్తి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు కోరుతున్నారు..2014కు ముందు నియోజకవర్గంలో నిత్యం ఎక్కడో ఒక చోట రక్తం ఏరులై పారేదని , గ్రామాల్లో ఘర్షణలు, కొట్లాటలు పెట్టడమే కాంగ్రెస్ నేతల సిద్ధాంతం అని కానీ, కిషోర్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గం ప్రస్తుతం ప్రశాంతంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 2014 ముందు పరిస్థితులను, ప్రస్తుతమున్న పరిస్థితులను బేరీజు వేసుకొని సరైన నిర్ణయం తీసుకుని, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీ ఆర్ ఎస్ నాయకులు కోరుతున్నారు.



# రాష్ట్రంలో..నకిరేకల్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా మనదే...

**నకిరేకల్ లో కాంగ్రెస్ ప్రజా భరోస సభ కు పోటెత్తిన జనసంద్రం...**

**నకిరేకల్ వీధుల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలు...**

**రేవంత్ రెడ్డి, వెంకటరెడ్డి కి ఘన స్వాగతం పలికారు..**

నకిరేకల్ వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెనియర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ప్రజా భరోసా సభ జనం పోటెత్తారు.బి ఆర్ ఎస్ పార్టీని గద్దె దించాలన్న కృత నిశ్చయంతో బహిరంగ సభ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కారు.సభా ప్రాంగణంలో నకిరేకల్ పురవీధులన్నీ కిటకిటలాడిపోయాయి. ఎక్కడ చూసినా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పాటలు, కోలాట నృత్యాలతో ర్యాలీలు కన్నుల పండువగా సాగాయి.. అందరిలో ఒకటే కసి.. కే సీ ఆర్ దుర్మార్గపు కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి. జనహృదయ నేత వేముల వీరేశంని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు... కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించాలి. ముందుగా అనుకున్న షెడ్యూల్ కు రెండు గంటలు ఆలస్యం అయినా ఇనుమడించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి విచ్చేయగా ఒక్కసారిగా సభ యావత్తూ దద్దరీల్లిపోయింది. "జయహో వీరేశం,జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంటిపోయాయి. అనంతరం రేవంత్ రెడ్డి ఉపన్యాసం అనంతరం కే సీ ఆర్ ఎలా మోసం చేశాడో ఆయన వివరించారు...కాంగ్రెస్ అధికారం లోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారెంటీలను వివరించారు.. దశాబ్దం క్రితం.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం వందలాది నిరుద్యోగ యువత ప్రాణ త్యాగం చేశారు... కానీ పదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా ఉంచారన్నారు..కుటుంబ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారు. దీంతో ప్రస్తుతం వాడ వాడ నా కే సీ ఆర్ పై ఆగ్రహం పెల్లుబుకుతోంది....గత 4 రోజుల క్రితం ఇదే నకిరేకల్ లో జరిగిన ముఖ్యమంత్రి కే సీ ఆర్ సభకు జనాలు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరించాయి... కాంగ్రెస్ సభకు మాత్రం సభ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్లు కూడా దక్కనివకుండా చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, చమాల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, చనగాని దయాకర్, పటేల్ రమేష్ రెడ్డి, దైద రవిందర్, కొండేటి మల్లయ్య, చామల శ్రీనివాస్ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, యంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



